

శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ అనంతరం శంకుస్థాప శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చినజీయర్ స్వామి, చిత్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com మంగళవారం | 13 | అక్టోబర్ | 2026 | పేజీలు : 23


## శ్రీవారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం

- వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా భూమిపూజ..
- శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పవిత్ర క్రతువు
- ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3.40 కోట్లు మంజూరు
- భూమి పూజ కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన భక్తులు

వివరాలు 2లో..



సభలో మాట్లాడుతున్న చినజీయర్ స్వామి



## తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు

- కలెక్టర్ దివాకర టిఎస్
- ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకం అమలులో అర్హులకు లబ్ధి చేకూర్చాలి

9లో

# సూపర్ ఎల్‌నినోను సమిష్టిగా ఎదుర్కోవాలి

: ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నీటి లభ్యత ఆధారంగా పంటలు ఎంపిక చేసుకోవాలి
- ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి
- యాసంగి 2026-27 సాగుపై రైతు నేస్తం వీసిలో దిశానిర్దేశం
- సూపర్ ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మనంప్రతినిధి):** సూపర్ ఎల్నినో ప్రభావాన్ని సమష్టిగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. 2026-27 యాసంగి సాగుపై సోమవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రైతులకు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, అధిక నీటి అవసరం ఉండే వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో, ఎస్ఆర్ఎస్పీ నుంచి సాగునీటి విడుదల లేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పశువులకు మేత, నీటి సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

ఈ విసిలో ములకలపల్లి మండలం జగన్నాధపురం రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులు, సూపర్ ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత ఖరీఫ్ 23లో..



# ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామానికి చెందిన ఎస్.కే. జాన్ బీ తన సదరం సర్టిఫికెట్లో తప్పుడు వివరాల కారణంగా దివ్యాంగుల పింఛన్ నిలిచిపోయిందని, తిరిగి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. పీడీఎస్యూ అధ్యక్షుడు టి. లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేరుతో ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న వేదాంత లెర్నింగ్ సెంటర్పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం పట్టణానికి చెందిన ఎస్.కె. ఆఫ్సానా తాను ఎంబీఏ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశంలో నాటకీయ పరిణామాలు

- ఆరుగురు కౌన్సిలర్లతో ప్రారంభమైన సమావేశం..
- ఎమ్మెల్యే రాకతో సజావుగా ముగింపు




**వైరా, అక్టోబర్ 12( మనం న్యూస్):** సినిమాలో ట్విస్టులను తలపించేలా వైరా మున్సిపాలిటీ మూడో సాధారణ సమావేశం నాటకీయ పరిణామాల మధ్య కొనసాగింది. తొలుత కౌన్సిలర్ల గైర్హాజరుతో సమావేశం వాయిదా పడుతుందని భావించినప్పటికీ, చివరి నిమిషంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాకతో పరిస్థితి మారింది. మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అధ్యక్షతన సోమవారం జరిగిన ఈ సమావేశంలో ఎజెండాలోని పలు అంశాలకు ఆమోదం తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా, తొలుత చైర్పర్సన్తో పాటు ఐదుగురు కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐలకు చెందిన 14 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. దీంతో కోరం పూర్తికాక సమావేశం నిర్వహణపై ఉత్కంఠ నెలకొంది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం కోసం అధికారులు మధ్యాహ్నం వరకు వేచి చూశారు.

**ఎమ్మెల్యే రాకతో మారిన సమీకరణాలు**

మధ్యాహ్నం సమయంలో వైరాలోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పలువురు నాయకులతో సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు సన్మానించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్ సూచనల మేరకు 19వ వార్డుకు చెందిన స్వతంత్ర కౌన్సిలర్ చింతనిప్పు సులోచన సమావేశానికి హాజరయ్యారు. దీంతో చైర్పర్సన్తో కలిపి ఏడుగురు కౌన్సిలర్లు హాజరైనట్లయింది. కోరం పూర్తికావడంతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా సమావేశం నిర్వహించారు.

**32 అంశాలకు ఆమోదం**

సమావేశ ఎజెండాలో పొందుపరిచిన 32 అంశాల్లో 31 అంశాలకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా టేబుల్ ఎజెండాగా ప్రవేశపెట్టిన నాలుగు అంశాల్లో మూడింటికి ఆమోదం లభించింది. ఒక్కో వార్డుకు రూ.లక్షతో గ్రావెల్ తోలకం చేపట్టే అంశంతో పాటు, ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్న శ్రీకాంత్ను విధుల నుంచి తొలగించిన నేపథ్యంలో తిరిగి విధుల్లోకి తీసుకోవాలనే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చింది. అయితే శ్రీకాంత్ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలనే ప్రతిపాదనను సమావేశం తిరస్కరించింది.

**గత సమావేశం వాయిదా.. ఈసారి ఉత్కంఠ**

వాస్తవానికి గత నెల 19న జరగాల్సిన ఈ సమావేశం కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య సమన్వయ లోపం, ఇతర కారణాలతో వాయిదా పడింది. అనంతరం ఎజెండాలోని కొన్ని అంశాల్లో మార్పులు చేసి సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసారి కూడా పలువురు కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో సమావేశం జరుగుతుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే చివరి నిమిషంలో చోటుచేసుకున్న పరిణామాలతో సమావేశం నిర్వహణ సాధ్యమైంది. వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్కు 12 మంది కౌన్సిలర్లు ఉండగా, ఆ పార్టీకి అనుకూలంగా ఒక స్వతంత్ర కౌన్సిలర్ ఉన్నారు. బీఆర్ఎస్కు ఐదుగురు, సీపీఎం, సీపీఐలకు ఒక్కొక్కరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలకు చెందిన పలువురు కౌన్సిలర్లు సమావేశానికి దూరంగా ఉండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. చివరకు అనూహ్య పరిణామాల మధ్య ప్రారంభమైన సమావేశం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమావేశంలో మున్సిపల్ మేనేజర్ సుధీర్ పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో)**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఖమ్మంలో కొలువుదీరేందుకు తొలి అడుగు పడింది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో శ్రీవారి దివ్యాలయ నిర్మాణానికి టీటీడీ సోమవారం శ్రీకారం చుట్టింది. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**వేదమంత్రాల సాక్షిగా ఆధ్యాత్మిక శుభారంభం**

ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా ముందుగా హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భూమిపూజ ప్రదేశాన్ని సంప్రోక్షణ చేసిన అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య భూమిపూజ నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టం అనంతరం శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామివారితో కలిసి టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు శ్రీవారి ఆలయ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఖమ్మం ప్రాంత భక్తులకు శ్రీవారి దివ్యదర్శన భాగ్యాన్ని చేరువ చేయడంతో పాటు, సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు.

**20.04 సెంట్ల భూమి కేటాయింపు – ప్రహరీకి రూ.3.40 కోట్లు**

ఖమ్మం అర్బన్ మండలం, దరుసులాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 408/2లో తెలంగాణ ప్రభుత్వం ఆలయ నిర్మాణం కోసం 20.04 సెంట్ల భూమిని కేటాయించింది. ఈ భూమికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణం కోసం టీటీడీ రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. అవసరమైన నిధులతో ప్రధాన ఆలయ నిర్మాణ పనులను టిటిడి చేపట్టనుంది.

**ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, రాజగోపురం నిర్మాణం**

ఖమ్మంలో నిర్మించనున్న ఈ దివ్యక్షేత్రంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, రాజగోపురం, పోటు (వంటశాల), ప్రాకారం తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం ప్రాంత భక్తులకు శ్రీవారి దర్శనం మరింత చేరువ కావడంతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధార్మిక ప్రచారానికి ఈ క్షేత్రం ప్రధాన కేంద్రంగా నిలవనుంది.




**రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే ఆధ్యాత్మిక కేంద్రం: శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి**

శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారు ఖమ్మం ప్రజలకు మంగళాశాసనాలు అందిస్తూ, ఖమ్మం నగరం రెండు తెలుగు రాష్ట్రాలను ఆధ్యాత్మికంగా అనుసంధానించే కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీనివాసుడి కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అరిష్టాలు తొలగి, పాడిపంటలతో పల్లెలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తయి, ఖమ్మం ఆధ్యాత్మిక వైభవానికి చిరునామాగా నిలవాలని ఆకాంక్షించారు.

**దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ కృషి: చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు**

టీటీడీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలను నిర్మించాలనే సంకల్పంతో టీటీడీ ముందుకు సాగుతోందని తెలిపారు. హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఆలయాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో స్థానిక భక్తుల భాగస్వామ్యం, విరాళాల ప్రాధాన్యాన్ని వివరించారు.

**సనాతన ధర్మ పరిరక్షణకు ఆలయాలు కీలకం: మంత్రి శ్రీ తుమ్మల**

మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన చిన్నజీయర్ స్వామివారికి, సహకరించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి ఆశీస్సులతో నిర్మితమయ్యే ఈ ఆలయం ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్, ఆలయ డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఎస్ఈ ఇన్చార్జి ఎస్. ప్రసాద్, డీఈ శ్రీ సురేంద్ర నాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ మల్లికార్జున, అర్చకులు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా 'ప్రారంబ్ 2కె 26' స్వాగత వేడుకలు

- తొలి సంవత్సరం నుంచే నైపుణ్యాభివృద్ధిపై దృష్టి
- తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం



**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్) :** పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో నూతనంగా ఇంజినీరింగ్ విద్యలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ప్రారంబ్ 2కె 26' పేరుతో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ జిల్లా మేనేజర్ దినేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభంచేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జైరాం మాట్లాడుతూ, విద్యార్థులు ఇంజినీరింగ్ విద్య ప్రాధాన్యతను తొలి సంవత్సరం నుంచే గుర్తించి, తమ భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను ప్రణాళికాబద్ధంగా అభ్యసిస్తూ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నత విద్య కోసం కళాశాలలకు పంపిస్తున్నారని, వారి ఆశయాలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని లక్ష్యసాధనతో ప్రారంభించి, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా ముందుకు సాగాలని అతిథులు ఆకాంక్షించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, నూతన సాంకేతిక అంశాలపై నిరంతరం శిక్షణ పొందాలని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే, ఇంజినీరింగ్ చివరి సంవత్సరం నాటికి మెరుగైన వార్షిక వేతన ప్యాకేజీలతో కూడిన ఉద్యోగాలను సాధించే అవకాశాలు పెరుగుతాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. తమ కళాశాలపై నమ్మకంతో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విద్యార్థులను నైపుణ్యవంతులైన ఇంజినీర్లుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. టాస్క్ జిల్లా మేనేజర్ దినేష్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులు విద్యార్థులకు అనేక అవకాశాలతో పాటు కొత్త సవాళ్లను కూడా తీసుకువస్తున్నాయని తెలిపారు. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి కోర్ ఇంజినీరింగ్ విభాగాల విద్యార్థులు సైతం ఏఐ, ఆటోమేషన్, రోబోటిక్స్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మెరుగైన కెరీర్ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి మాట్లాడుతూ, విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను కేవలం డిగ్రీ సాధించ డానికి మాత్రమే పరిమితం చేయ కుండా, విజ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి, భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవడానికి ఒక గొప్ప అవకా శంగా భావించాలని సూచించారు. తొలి సంవత్సరం నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, క్రమశిక్షణ, సమయపాలన, నిరంతర అధ్యయనాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. తరగతి గదిలో నేర్చుకునే పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యా లను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. తమలోని ప్రతిభను గుర్తించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేస్తే విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల మార్గదర్శ కత్వాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, కళాశాల ప్రతిష్ఠను పెంపొందించేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అతిథులను, కళాశాల అధ్యాపకులను, తల్లిదండ్రులను అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుక సందడిగా సాగింది. ఈ కార్యక్రమం నూతన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారి భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టతను కల్పించింది. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని అతిథులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# మాజీ ఎంపీ నామ పర్యటన

### పలు కుటుంబాలకు పరామర్శ



ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్): బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమద వారం ఖమ్మం కార్పొరేషన్, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని మామిళ్లగూడెంలో నమస్తే తెలంగాణ బ్యూరో మాటేటి వేణు గోపాల్ తండ్రి శ్రీరామారావు ఇటీవల మృతి చెందడంతో, వారి స్వగృహానికి వెళ్లి శ్రీరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం ఎన్.ఎస్.టి. రోడ్డులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ప్రతిజ్ఞ దినపత్రిక ఎడిటర్ వేణు భార్యను నామ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న నామ, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత తిరుమలాయపాలెం మండలం పాపాయి గూడెం గ్రామ వాస్తవ్యులు ఏలూరి సిద్ధార్థ సతీమణి హైమావతి ఇటీవల డెంగీ జ్వరంతో మృతి చెందడంతో, వారి స్వగృహానికి వెళ్లిన నామ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ చామకూరి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నామ ప్రసాద్, నాయకులు నామ ప్రభాకర్, ఏలూరి శ్రీనివాసరావు, పరికపల్లి చంద్రశేఖర్, నామ శరత్ తదితరులు పాల్గొన్నారు.

మనం



ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## టీటీడీ ఆలయ శంకుస్థాపనకు వచ్చిన భక్తులకు కెనరా బ్యాంక్ మంచినీటి సేవలు



**ఖమ్మం, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** అల్లీపురంలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం సందర్భంగా కెనరా బ్యాంక్ ఖమ్మం మమతా రోడ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మంచినీటి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . కెనరా బ్యాంక్ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రం ద్వారా 1,500 మందికి పైగా భక్తులకు మంచినీరు , వాటర్ బాటిళ్లు అందజేశారు . రీజినల్ హెడ్ ఉషా యు.జి. మార్గదర్శకత్వంలో రీజినల్ ఆఫీస్ మార్కెటింగ్ ఇన్‌చార్జి జి. గోపి , మమతా రోడ్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ , బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు , స్థానిక నాయకులు బ్యాంక్ సేవలను అభినందించారు . "టుగెదర్ వి కెన్" నినాదంతో కెనరా బ్యాంక్ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోందని నిర్వాహకులు తెలిపారు .

## ఉపాధి కల్పించండి- పని రోజులు పెంచండి

### ఎలనినో ప్రభావంతో వట్టిపోతున్న ఉపాధి

### బికెఎంయు వినతి

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్) :** రాష్ట్రంలో పరిస్థితులు దయనీయంగా మారాయని వ్యవసాయ కార్మికులకు ఉపాధి దొరకడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్లు తెలిపారు. సోమవారం ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు దొరకడం లేదని గ్రామీణ ప్రాంత కూలీలు ఉపాధి కోసం ఆటోలపై 30 నుంచి 60 కిలో మీటర్ల దూరం ప్రయాణిస్తున్నారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. విబిజి రాంజీ పథకం పనులను తక్షణం ప్రారంభించి -పని దినాలను పెంచడంతో పాటు మారిన పరిస్థితులకు అనుగుణంగా కూలీ ధరలు పెంచాలని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు. ఖమ్మంజిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని వ్యవసాయ పనులు జరగడం లేదని అతి తక్కువ వర్షాపాతం నమోదైన జిల్లాల్లో ఖమ్మం కూడా ఒకటని వారు వినతి పత్రంలో తెలిపారు. దూర ప్రాంతాలకు కూలీ కోసం వెళ్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటీవల ఖమ్మం రూరల్ మండలానికి చెందిన మహిళా కూలీ ఆటో ప్రమాదంలో -మృతిచెందడంతో పాటు పలువురు గాయపడ్డారని వారు తెలిపారు. కేవలం నర్సరీలలో మాత్రమే ఉపాధి పనులు చేపడుతున్నారని మారిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి ఉపాధి కల్పించాలన్నారు. పని రోజులను 200లకు పెంచాలని కనీస వేతనం రూ. 600లకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులతో సమీక్ష చేస్తామని, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటామని -హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణకుమార్, -నాయకులు మేళ్లచెరువు వీరబాబు, పిట్టల రాంబాబు, గోగుల ఆదినారాయణ పాల్గొన్నారు.



# అంతర్జాతీయ బౌద్ధ ఉత్సవాలకు నేలకొండపల్లి సిద్ధం

### నేడే మహా స్తూపం వద్ద విశ్వశాంతి ప్రార్థనలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** రెండు వేల ఏండ్ల నాటి బౌద్ధ వారసత్వానికి ప్రతీకగానిలుస్తున్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మహాక్షేత్రం అంతర్జాతీయ బౌద్ధ ఉత్సవాలకు సిద్ధమైంది. మంగళవారం నిర్వహించనున్న మహా బౌద్ధ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినాయి. బౌద్ధ గురువు బంతే సిద్ధ రకిత ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నుండి బౌద్ధ భిక్షువులు హాజరవుతున్నారు. పురాతన మహా స్థూపం ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు, ధ్యానం, విశ్వా శాంతిని కాంక్షిస్తూ పూజలు నిర్వహించనున్నారు.

**విదేశీ భిక్షువుల రాకతో ఆధ్యాత్మికత సందడి**

ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు విదేశాలతో పాటు భారత్ లోనే వివిధ ప్రాంతాల నుంచి సుమారు 15 మంది బౌద్ధ భిక్షువులు హాజరవుతున్నట్లు సిద్ధ రక్షిత తెలిపారు. థాయిలాండ్, కంబోడియా, సింగపూర్, ఇండోనేషియా, బర్మా తదితర దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువుల రాకతో నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొన్నది. మహా స్తూపం వద్ద ప్రార్థనలో ధ్యాన కార్యక్రమాల ద్వారా బౌద్ధ ధర్మ సందేశాన్ని సాటి చెప్పనున్నారు.

**విశ్వశాంతి లక్ష్యంగా ప్రత్యేక ప్రార్థనలు**

ప్రపంచవ్యాప్తంగా శాంతి సౌభ్రాతృత్వం మానవతా విలువలు పరిడవిల్లాలని కాంక్షిస్తూ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. బౌద్ధ ధర్మంలో కరుణ, అహింస, శాంతి సందేహాన్ని ప్రజలకు చేరువ చేయటమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వివిధ దేశాలకు చెందిన బౌద్ధ గురువులు ఒకే వేదిక పైకి రావడం కార్యక్రమానికి ప్రత్యేకంగా నిలవనుంది.

**రెండు వేల ఏండ్ల చరిత్రకు సజీవ సాక్ష్యం**

నేలకొండపల్లి మహా స్తూపం ఈ ప్రాంత ప్రాచీన బౌద్ధ వైభవాన్ని చాటి చెబుతుంది. సుమారు రెండువేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో బౌద్ధ భిక్షువులు నివసిస్తూ ధర్మాన్ని, ఆచరించటంతో పాటు బౌద్ధ మత ప్రచారానికి కృషి చేసినట్లు సిద్ధ రకిత వివరించారు. మహా స్తూపం చుట్టూ సుమారు 16 కిలోమీటర్ల పరిధిలో బౌద్ధ విహారాలు విస్తరించి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు బౌద్ధ ధర్మం ప్రచారానికి కీలక కేంద్రంగా ఉన్న ఈ ప్రాంత చరిత్రను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**మంత్రి సహకారంతో ఏర్పాట్లు**

మహా బౌద్ధ ఉత్సవాల నిర్వహణ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సిద్ధా రకిత తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లా యంత్రాంగం సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించినట్లు వివరించారు. చారిత్రకత బౌద్ధ క్షేత్రంలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం నిర్వహించడం ద్వారా నేలకొండపల్లికి ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా మరింత ప్రాధాన్యం లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎదులాపురం అభివృద్ధికి పెద్దపీట

### వరంగల్ బైపాస్ రోడ్డులో ఈ-స్టేషన్‌కు శంకుస్థాపన

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 12(మనం న్యూస్) :** ఎదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న ఈ-స్టేషన్‌కు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పట్టణంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడంతోపాటు అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనుల సత్వర అమలుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఈ-స్టేషన్ నిర్వాహకులు కనకమేడల గోపాలకృష్ణ, జక్కంపూడి రాము, కౌన్సిలర్లు వెంపటి ఉమా వెంకన్న, బానోత్ దివ్య, కాంగ్రెస్ నాయకులు గణపారపు వీరన్న, వెంపటి సురేష్, రామిశెట్టి రమేష్, వెంపటి రవి, ఎపురి తరుణ్, చీకటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# 4 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఎస్పీఎస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు బత్తుల మమత
- గ్రీవెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజకు వినతి



**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది, సూపర్‌వైజర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎస్పీఎస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు బత్తుల మమత డిమాండ్ చేశారు.

సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజకు అసోసియేషన్ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.15,600 కాగా, పీఎఫ్, ఈఎస్ఐ మినహాయింపుల అనంతరం రూ.12,093 చెల్లించాల్సి ఉందన్నారు. అయితే కార్మికులకు కేవలం రూ.10,500 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాల కారణంగా కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వేతనాల గురించి అధికారులను, కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే బిల్లులు రాలేదని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రతినెలా ఒకటి నుంచి ఐదో తేదీలోపు వేతనాలు చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు మాతంగి అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చాగంటి నాగమణి, ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి బంక చక్రయ్యతో పాటు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు రామ తులసి, ఖాసింబీ, పద్మ, పుష్ప, లత, ప్రశాంత్, నాగరాజు, సతీష్, రవి, ఐ.కుమారి, లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## ఎండల సెగ.. విద్యుత్ పొదుపే పరిష్కారం

### జిల్లాలో 30 శాతం పెరిగిన విద్యుత్ డిమాండ్..

### రోజుకు 72.82 లక్షల యూనిట్ల అవసరం



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఎండల తీవ్రత, ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏసీలు, కూలర్లు, వ్యవసాయ మోటార్ల వినియోగం పెరగడంతో జిల్లాలో విద్యుత్ డిమాండ్ గత ఏడాదితో పోలిస్తే 30 శాతం పెరిగి రోజుకు 72.82 లక్షల యూనిట్లకు చేరింది. సరఫరా కోటా 54.4 లక్షల యూనిట్లు మాత్రమే ఉండటంతో రోజుకు మరో 18.42 లక్షల యూనిట్లు అవసరమవుతున్నాయని విద్యుత్ శాఖ ఎస్పీ శ్రీనివాస చారి తెలిపారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రూ.80 లక్షలతో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎండలు మరింత పెరిగితే విద్యుత్ డిమాండ్ కూడా పెరిగే అవకాశముందని, ప్రజలు అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేసి పొదుపు పాటించాలని సూచించారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో నీటిని వృథా చేయకుండా, ఎండల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై 1912 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 8712483490 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుక



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల పరిధిలోని కొరట్లగూడెం గ్రామంలో మహమ్మద్ సమీనా, యాసిన్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇంటి పథకం ఒకటని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా సొంతింటి కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, మహమ్మద్ మొగిలి దామోదర వెంకన్న, గుండా కోటి, షేక్ అజీద్, షేక్ రాహుల్, షేక్ ఫరీద్, దండాల ఉమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ



**నేలకొండపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** నేలకొండపల్లి నాచేపల్లిలో గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ నందు నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, సెక్రటరీ గేల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండ రవీంద్రబాబు, నాచేపల్లి గ్రామ సర్పంచి భూక్య మౌనిక. డాక్టర్ మాధవి, ఉపాధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి, కోడూరు వెంకటాచారి, మాజీ అధ్యక్షులు. గేల్లాజగన్మోహన్రావు, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, పొన్నగాని శ్రీనివాస్, ఏటుకూరు వెంకట రామారావు(ఈసీ) సభ్యులు.. చావ గణపతి రావు, షేక్ ఖాసిం సాహెబ్, మందడపు వెంకటేశ్వర్లు, చిట్ల భాస్కర్ రెడ్డి, దేవరశెట్టి లక్ష్మణరావు, కొత్త వేణు, రేలా నరసింహారెడ్డి, ఎర్ర సైదయ్య గ్రామ పెద్దలు నేరెళ్ల నరసింహారావు, బండి వెంకటి, మందడి నాగేశ్వరరావు, గార్లపాటి తదితరులు పాల్గొన్నారు.

మనం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## గరికపాడు డ్రైన్లకు రూ.154 లక్షల అంచనా

**– ప్రజావాణిలో అంచనా పత్రాలు అందజేత**

**వైరా, అక్టోబర్ 12 (మనం న్యూస్):** వైరా మండలం గరికపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.154 లక్షలతో అంచనాలు రూపొందించారు. కాలనీలో మురుగునీటి కాలువల నిర్మాణానికి ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు మంజూరు చేయాలని గరికపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మేరుగు రత్నరాజు ఆగస్టు 31, 2026న మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. ఈ దరఖాస్తుపై స్పందించిన అధికారులు అక్టోబర్ 12న వైరా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మురుగునీటి కాలువల నిర్మాణానికి సంబంధించిన అంచనా పత్రాలను అందజేశారు. ఒక పనికి రూ.136 లక్షలు, మరో పనికి రూ.18 లక్షలు చొప్పున మొత్తం రూ.154 లక్షలతో అంచనాలు రూపొందించారు. ఈ పత్రాలను వైరా తహసీల్దార్ సురేష్ బాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి చేతుల మీదుగా అందజేశారు.



## వైరాలో భట్టి విక్రమార్క, నూతి సత్యనారాయణ ఫ్లెక్సీల ధ్వంసం

**– దుండగుల చర్యను ఖండించిన పెరుగు ప్రసాద్**

**వైరా, అక్టోబర్ 12 (మనం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడంపై పెరుగు ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఒక్కటి కూడా వదలకుండా చింపివేయడం పిరికిపంద చర్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీకి అవమానకరమని పేర్కొంటూ, పార్టీ నాయకత్వం కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పెరుగు ప్రసాద్ డిమాండ్ చేశారు.




## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కారేపల్లి, అక్టోబర్ 12(మనం న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలను వైద్య సిబ్బంది సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి భూక్యా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, మహిళా ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వైద్య సిబ్బంది మహిళామణులు బీరప్ప రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్ది సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో డాక్టర్ రత్న మనోహర్, ల్యాబ్ టెక్నీషియన్ జియావుద్దీన్, హెల్త్ సూపర్వైజర్లు, పల్లె దవాఖాన డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టి కృషి చేయాలి

**– ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**వైరా అక్టోబర్ 12 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించారు. వైరా పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలపై చర్చించారు. మున్సిపాలిటీ లోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, మురుగునీటి కాలువలు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. వైరా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సెపక్ తక్రా విజేతలకు బహుమతులు

**వైరా, అక్టోబర్ 12 (మనం న్యూస్):** వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన 12వ అంతర్రాష్ట్ర సీనియర్ సెపక్ తక్రా (లెగ్ వాలీబాల్) ఛాంపియన్‌షిప్ 2026--27 పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో పది జిల్లాల నుంచి పురుషుల విభాగంలో 10 జట్లు, మహిళల విభాగంలో 10 జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు ప్రథమ స్థానం, రంగారెడ్డి ద్వితీయ స్థానం, నిజామాబాద్ తృతీయ స్థానం సాధించాయి. మహిళల విభాగంలో రంగారెడ్డి జట్టు ప్రథమ స్థానం, నిజామాబాద్ ద్వితీయ స్థానం, హైదరాబాద్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎస్ఐ పి. రామారావు, గౌరవ అతిథిగా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేశ్వరరావు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సెపక్ తక్రా క్రీడలను గ్రామీణ ప్రాంతంలో నిర్వహించడం, అందుకు న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వేదిక కావడం అభినందనీయమన్నారు. విజేతలు జాతీయ స్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఓటమి పాలైన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా నిరంతర సాధనతో విజయాలు సాధించాలని సూచించారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

**జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు**



**మహిళల విభాగం:** రమ్యశ్రీ, కె. మోక్షజ్ఞ, అంజలి కుమారి (రంగారెడ్డి); ఛి. లిక్కి రెడ్డి (నిజామాబాద్); ఆర్. నవత, ఎ. తారాగిణి (హైదరాబాద్); ఆర్. మనీషా, ఆర్. రితిక (వరంగల్); కె. రాజిత (ఖమ్మం); బి. శ్రీవెన్నెల (కరీంనగర్); కె. శైలజ (ఆదిలాబాద్).

**పురుషుల విభాగం:** డి. శశాంక్, ఎ. హరినాథ్, కె. నిఖిల్ (హైదరాబాద్); వి. సుమంత్, ఆర్. శ్రబేష్ వర్మ, అభినవ్ రాణా (రంగారెడ్డి); ఎస్. అఖిలేష్ (మహబూబాబాద్); ఆర్. పవన్ కళ్యాణ్ (నిజామాబాద్); ప్రసన్న కుమార్ (ఖమ్మం); ఎ. రాజేందర్ (ఆదిలాబాద్); పి. జయంత్ విక్రమ్ (నల్గొండ); జి. అభిరానందన్ (కరీంనగర్). ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సెపక్ తక్రా సంఘం అధ్యక్షుడు కాపా మురళీకృష్ణ, తెలంగాణ సెపక్ తక్రా సంఘం ఉపాధ్యక్షుడు బి. జగన్నాథస్వామి, ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం!

**కారేపల్లి, అక్టోబర్12(మనం న్యూస్):** ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమని ఉద్యానవన శాఖ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ముదిగొండ శ్రావణి తెలిపారు. సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతు సూరపరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి 13ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను సోమవారం ఆమె సందర్శించారు. తోటలో ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, సాగు విధానం, నీటి వసతి, పంట నిర్వహణకు సంబంధించిన అంశాలకు అనుగుణంగా రైతుకు పలు సూచనలు చేశారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు పంట అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే సహాయం వివరాలు స్థానిక రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను అందిస్తోందన్నారు. ఒక్కో మొక్క ధర రూ.193 ఉండగా రాయితీ ద్వారా రైతులకు రూ.20కే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రాయితీలతో రైతులపై ప్రారంభ పెట్టుబడి భారం తగ్గే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు తమ భూమి వివరాలు, నీటి వసతి, అర్హతలకు సంబంధించిన సమాచారంతో ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీకి సంబంధించి రైతుల భూమి విస్తీర్ణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు10 శాతం, బీసీ రైతులకు 20 శాతం, ఇతర కేటగిరీలకు చెందిన అర్హులైన రైతులకు 50 శాతానికి పైగా భూమి ఉన్న సందర్భాల్లో 70 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు ఆర్థిక సహాయం కూడా అందిస్తుందని, పంట సాగు చేసిన రైతులకు ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.4,200 చొప్పున నాలుగేళ్లపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సహాయం పొందేందుకు అవసరమైన అర్హతలు, చెల్లింపు విధానం గురించి రైతులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలన్నారు. పంట విస్తీర్ణం పెరిగే అవకాశముందని, అయితే ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కొత్తగా ఆయిల్‌పామ్ సాగుకు దరఖాస్తు చేసుకునే రైతులకు సంబంధించి కొన్ని పరిమితులు, ప్రత్యేక నిబంధనలు వర్తించే విషయం పట్ల స్పష్టత కోసం రైతులు ఉద్యానవన శాఖను సంప్రదించాలని కోరారు.



# చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించాలి



**– గదులు నిర్మాణం చేసి షటర్లు ఏర్పాటు చేయాలి**

**ఎర్రుపాలెం, అక్టోబర్ (మనం న్యూస్):** చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు జారీ చేసి రక్షణ కల్పించాలి ప్రజావాణిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఎం.శారద కి చిరు వ్యాపారస్తులు వినతి పత్రం ఎర్రుపాలెం మండలం ప్రజావాణి లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఎం.శారద చిరు వ్యాపారస్తులు వారి సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య.మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ఎర్రుపాలెం నాలుగు రోడ్ల విస్తరణ పనుల అభివృద్ధికి మేము వ్యతిరేకులం కాదని,దశాబ్దా కాలం నుండి రోడ్డు పక్కన పండ్లు పూల కోట్లు,టిఫిన్ సెంటర్లు టీ కొట్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూరగాయల బడ్డీలు తోపుడు బల్లాలపై పలు వ్యాపారలు చేసే కార్మికులు రోడ్డు పక్కన వ్యాపారాలు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారన్నారు. రోడ్డు వెడల్పుకు అధికారులు మార్కింగ్ ఇచ్చి షాపులు తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారని వీటిని తొలగించి మేము ఎక్కడ వ్యాపారాలు చేసుకోవాలో తెలియక ఆవేదన చెందుతున్నారన్నారు ప్రభుత్వం వీధి చిరు వ్యాపారులకు చట్టప్రకారం గుర్తించి,గుర్తింపు కార్డులు సర్టిఫికెట్లు అందించి రక్షణ కల్పించాలని వేడుకున్నారు రోడ్డు వెడల్పు పనులు చేపట్టకముందే మండల కేంద్ర శీ ప్రధాన రింగ్ సెంటర్ చౌరస్తాలో వ్యాపారుల కోసం స్థలం కేటా యించి షటర్లు నిర్మించి వ్యాపారుల,కార్మికుల జీవనోపాధికి భంగం కలగకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో దూదిగం బసవయ్య షేక్ నాగుల మీరా గామాసు జోగయ్య నాగులవంచ వెంకట రామయ్య చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# నాగులవంచ గడీ సెంటర్‌లో అంగరంగ వైభవంగా అమ్మవారి పూజలు

**– భక్తిశ్రద్ధలతో శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి ఆరాధన...**

**ఘనంగా గోపూజ, పంచహారతి, బతుకమ్మ సంబరాలు**



**చింతకాని, అక్టోబర్ 12(మనం న్యూస్):** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని గడీ సెంటర్ అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, కనకదుర్గమ్మ పూజా కార్యక్రమాలను భక్తులు, గ్రామస్థుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా చేపట్టిన పూజలు, ప్రత్యేక హారతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా అయ్యగారు దాములూరి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో గోపూజ, పంచహారతి, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పీటలపై పొన్నం శ్రీనివాసరావు--చిట్టెమ్మ దంపతులు, అంబటి రాజేంద్రప్రసాద్--శ్రీలక్ష్మి దంపతు లు,ఆళ్ల మాధవరావు--అరుణ దంపతులుఆశీనులై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిపాం ˇవశ్యంతో సాగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**భక్తులతో కిటకిటలాడిన గడీ సెంటర్**

అమ్మవారి పూజలు, హారతులు, బతుకమ్మ సంబరాలతో గడీ సెంటం ˉలో పండుగ వాతావరణం నెలకొంది. కనకదుర్గమ్మ మాలధారులు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈకార్యక్రమంలోమత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సామినేని అప్పారావు,ఆలస్యం బసవయ్య,అంబటి శాంతయ్య, ఆలస్యం రవి,ఏటుకూరి రవి,తోటకూరి చిన్న,బోడేపూడి కిరణ్, కోలేటి పెద్ద బ్రహ్మం,కోలేటి పుల్లయ్య,కిలారు నరసింహా రావు,ఆలస్యం శ్రీను,అంబటి వెంకటేశ్వర్లు, ఆలస్యం సుధాకర్,తాత శ్రీను, తోటకూరి వెంకట నరసయ్య,ఆలస్యం వెంకటరావు,కమిటీ సభ్యులు కన్నేటి శ్రీరామ్,నెల్లూరి సురేష్,కాసరగడ్డ సాత్విక్, కిలారు తరుణ్ కుమార్,ఆలస్యం రాజేష్,తన్నీరు ప్రవీణ్,హరికృష్ణారెడ్డి, యడ్లపల్లి గౌతమ్,తోటకూరి చైతన్య,పొన్నం అభిలాష్,బండి అనిల్,ఆలస్యం రామారావు,అంబటి లాచయ్య,చావా జస్వంత్,తోట గౌతమ్, బోడేపూడి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళ ఆగని ఇసుక దందా!

**– నెంబర్ ప్లేట్ లేకుండా తోలుతున్న వైనం**

**– చీకటి మాటున యథేచ్ఛగా ఇసుక రవాణా..!**



**బోనకల్ అక్టోబర్ 12 (మనం న్యూస్):** మండల పరిధిలో రాత్రి వేళ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పగటి వేళల్లో నిఘా ఎక్కువగా ఉండటంతో రాత్రి సమయాన్ని అనుకూలంగా మార్చుకుని ఇసుకను తరలిస్తున్నారని చెబుతున్నారు. అనుమతులు, రవాణా నిబంధనలు పాటిస్తున్నారా? లేదా అనే అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సిన అవ సరం ఉందని స్థానికులు కోరుతున్నారు. రాత్రివేళ ఇసుక వాహనాల ప్రధాన రహదారిపై అనుభవం లేని డ్రైవర్లు ఓవర్ స్పీడ్ తో నెంబర్ ప్లేట్ లేకుండా ట్రాక్టర్లు తో ఇసుక తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇసుక రవాణాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రాత్రి వేళల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇసుక రవాణాకు సంబంధించిన అనుమతులు, వాహనాల రవాణా మార్గాలు, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## ఎంప్లాయిస్ యూనియన్ విజయోత్సవ ర్యాలీ

**– ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, సంపూర్ణ ఉద్యోగ భద్రత పెండింగ్ సమస్యల పరిష్కారం ఈయు ప్రధాన లక్ష్యం**



**మధిర, అక్టోబర్ 12(మనం న్యూస్):** తెలంగాణ స్టేట్ రోడ్ రవాణా సంస్థ గుర్తింపు సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం మధిర డిపో వద్ద విజయోత్సవ ర్యాలీ, విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ విజయ ం ఆర్టీసీ కార్మికుల ఐక్యతˇకు, ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటాలకు, కార్మికుల హక్కులు మరియు సంక్షేమ ం పట్ల యూనియన్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన కార్మిక సోదర సోదరీ మణులకు, యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు సిపిఐ నాయకులకు, సిఐటియుసి నాయకులకు, ఏఐఎస్ఎఫ్ నాయకులకు కార్యకర్తలకు , యూనియన్ అభిమానులకు సాను భూతిపరులకు హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యం వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా ,రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు అరుణకుమారి, సహాయ కా ర్యదర్శి రామచంద్ర రావు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి రామకృష్ణ, సత్యనారా యణ ,హరికృష్ణ, అబ్బాస్ ,మియా, సాయికుమార్ ,రాధిక ,కృపా దేవి,శ్యాంబాబు, రామారా వు మధిర డిపో ఎన్ఎంయు నాయకులు ఆర్ టి రావు , ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు గోపాల్ రావు , ఎలియాస్ ఎఐటియుసి నాయకులు వెంకటేశ్వరావు తదితరులు , కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవ ర్యాలీని, మహాసభను విజయవంతం చేశారు.

## మున్నూరు కాపు గర్జనకు కదిలిన కాపు దళం



**మధిర, అక్టోబర్ 12(మనం న్యూస్):** మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యంగా. ఖమ్మం జిల్లా మున్నూ రు కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న జిల్లా కార్యవ ర్గ ప్రమాణ స్వీకార మహాసభకు మధిర నియోజకవర్గం నుండి ఆళ్ళ కృష్ణ నేతృత్వంలో భారీ తరలి వెళ్లారు. మధిర నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, ముదిగొండ, చింతకాని మండలాల నుండి వందలాది వాహనాల్లో మున్నూరు కాపు సోదర సోదరీమణులు, యువకులు, మహిళలు ఖమ్మం బయలుదేరారు. “చలో ఖమ్మం – మున్నూరు కాపు నాయకత్వం వర్ధిల్లాలి” నినాదాలతో మధిర పట్టణం మార్మోగింది.

**ఖమ్మం కాపు హాస్టల్ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు:**

ఖమ్మం నగరంలోని మున్నూరు కాపు బాలుర వసతి గృహ, హాస్టల్ ప్రాంగణంలో ఈ బహిరంగ సమ్మేళనానికి భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుండి వేలాదిగా కాపు బంధువులు తరలిరానున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముఖ్య సారథిగా విచ్చేయనున్నారు. వారి చేతుల మీదుగా నూతన జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. అంతేకాకుండా జిల్లా మహిళా విభాగం, యూత్ విభాగం, కార్మిక అనుబంధ విభాగాల నూతన కమిటీలను కూడా ఈ వేదికపై ప్రకటించనున్నారు. సంఘం బలోపేతం, యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తూ భవిష్యత్ కార్యాచరణపై ఈ సభలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చారిత్రాత్మక సభను ప్రతి మున్నూరు కాపు బంధువు పాల్గొని దిగ్విజయం చేయాలని ఆళ్ళ కృష్ణ పిలుపునిచ్చారు.

## బార్ అండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి మండల కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఖమ్మంలో యరమల పూర్ణ చంద్రారెడ్డి పూర్ణ బార్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మనం




# సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపాలిటీ - సత్తుపల్లి మండలం - వేంసూరు - పెనుబల్లి

# నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**- ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు సాధన లక్ష్యంగా**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా తడికమళ్ళ దేవదానం (దేవా) ప్రధాన కార్యదర్శిగా చీపు గంగాధర్ ఏకగ్రీవ ఎన్నిక**

**- సత్తుపల్లి ఎమ్మెల్యే పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు**



**సత్తుపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** సత్తుపల్లి నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, మనం దినపత్రిక సత్తుపల్లి నియోజకవర్గం రిపోర్టర్ తడికమళ్ళ దేవదానం (దేవా) ప్రధాన కార్యదర్శిగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చీపు గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం సత్తుపల్లి పట్టణంలో చెర్రీస్ రెస్టారెంట్ నందు నిర్వహించిన నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట కిరణ్ అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించగా సీనియర్ రిపోర్టర్ మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదిరాజు సుధాకర్, ఎం డి షైబుద్దీన్, భీమిశెట్టి రాము, చిన్నేని బాలకృష్ణ లు మద్దతు ప్రకటించారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవమైనది. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ,అర్హత గల జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల సాధన లక్ష్యంగా పనిచేయాలని తీర్మానం చేశారు. నూతనంగా ఎంపికైన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాటా డుతూ, ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్, పలువురు రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు పలువురు జర్నలిస్టులు



అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన ఇరువురికి అభి నందనలు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సత్తుపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు.శీలం శ్రీనివాసరెడ్డి. బొల్లెపో గు సురేష్, జె శ్రీనివాసరావు, యనమాల విజయ్, బాలాజీ, కొత్తపల్లి సుధాకర్,నల్లంటి మోహన్,ఆనంద్,మీరా, బాజీ, అశోక్, మీరజ్, రామారావు, ఉమామహేశ్వరరావు, సాంబశివరావు, కాకర్ల జగన్, బెల్లం చిరంజీవి, హరిబాబు, చందు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక పూజలు

**పెనుబల్లి, అక్టోబర్ 12(మనం న్యూస్ ):** పెనుబల్లి మండలంలోని పెనుబల్లి సీతారామ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీ ఆర్ ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు, మండపాటి అశోక్, కోటగిరి సుధాకర్ బాబు, గోదా లక్ష్మణరావు, చెక్కిలాల మోహన్రావు, సర్పంచ్ బానోత్ పాప తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఆయన వెంట ఉండి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రైవేట్ పత్తి కొనుగోళ్లు ప్రారంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభం

**ఎర్రుపాలెం, అక్టోబర్ 12 (మనం న్యూస్):** మధిర మండలం మాటూరు గ్రామంలోని మంజీత్ కాటన్ మిల్స్ మంజీత్ కాటన్ పివిటి లిమిటెడ్ ఎల్టిడి నందు ప్రైవేట్ పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్లు సిబ్బంది రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి





ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు మద్దతు ధరకు సంబంధించిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని విక్రయించాలని సూచించారు. రైతులు తమ పత్తిని విక్రయించడానికి మంజీత్ కాటన్ మిల్స్‌లో అందుబాటులో ఉన్న కొనుగోలు సదుపాయాలను వినియోగించు కోవాలన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి శరన్నవరాత్రులు

**ఎర్రుపాలెం, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** మండల పరిధిలో బనిగండ్లపాడు రామాలయం ప్రాంగణంలో వే చేసి ఉన్న శ్రీ గాయత్రీ దేవి అలంకారంగాయత్రీ దేవి విశిష్టత గాయత్రీ దేవి సకల వేదాలకు మాతృ స్వరూపి ణిగా జ్ఞానప్రదాయినిగా ఆదిపరాశక్తి స్వరూపంగా ఆరా ధించబడుతుంది విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవ రాత్రుల రెండో రోజు శ్రీ కనకదుర్గ మ్మ తల్లి గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శన మిస్తారు.



పంచముఖాలతో దివ్య కిరీ టంతో అనేక ఆయుధాలను ధరించి ప్రకాశించే గాయ త్రీ దేవి రూపం జ్ఞానం, తేజస్సు పవి త్రతకు ప్రతీకగా భావిస్తారు.గాయత్రీ మంత్ర మహిమ గాయత్రీ మంత్రం వేద సంప్రదాయం లో అత్యంత పవిత్రమైన మంత్రాలలో ఒకటి. సూర్యు ని దివ్య తేజస్సును ధ్యానిస్తూ మన బుద్ధిని సన్మార్గంలో నడిపించమని ప్రార్థించే మంత్రం ఇది. గాయత్రీ మంత్రం ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్ మంత్రం యొక్క అర్థం సకల లోకాలకు ఆధారమైన దివ్య తేజస్సుతో ప్రకాశించే ఆ పరమాత్మ స్వరూపమైన సవితృదేవుని తేజస్సును ధ్యానిస్తున్నారు.

# తెలంగాణ సంస్కృతి, ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు

**కలెక్టర్ దివాకర టిఎస్**

**ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకం అమలులో అర్హులకు లబ్ధి చేకూర్చాలి**

**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవం ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డిలతో కలిసి బతుకమ్మ వేడుకలు, ఇందిరమ్మ మహిళా డెయిరీ కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 2011లో తాను బతుకమ్మ పండుగ గురించి పెద్దగా వినలేదని, నేడు ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను వైభవంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. అందరినీ భాగస్వాములను చేస్తూ, పండుగ కార్యక్రమాలను సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని మండలాల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, స్థానిక సంస్థల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో పారిశుధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, పబ్లిక్ అనౌన్స్మెంట్ వ్యవస్థ ఏర్పాటు, తదితర అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతి మండలం నుంచి కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. మహిళల ఆరోగ్యం, కౌమారదశలో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించే అంశాలను బతుకమ్మ కార్యక్రమాల్లో భాగంగా చేర్చాలని, సూచించారు.

**-- ఇందిరమ్మ మహిళా డెయిరీపై సమీక్ష**

మొదటి విడత యూనిట్ల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని, రెండు రోజుల్లోగా పశువుల కొనుగోలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. చిన్నపాటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. పశువులు పొందే లబ్ధిదారులకు సోలార్ రూఫ్టాప్తో కూడిన పశువుల షెడ్డు ఉండేలా చూడాలని, యూనిట్కు అయ్యే మొత్తం వ్యయం, ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, లబ్ధిదారుడు సమకూర్చు కోవాల్సిన వాటా, తదితర వివరాలతో సమగ్ర ప్యాకేజీ రూపొందించాలని సూచించారు. మండలాల జనాభా ఆధారంగా క్లస్టర్లను గుర్తించి, ప్రతి క్లస్టర్కు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. ఒక్కో స్వయం సహాయక సంఘానికి పశుగ్రాసం ఉత్పత్తి, మరో సంఘానికి పాల సేకరణ, శుద్ధి వంటి బాధ్యతలను అప్పగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఒక క్లస్టర్లో 500 పశువులు ఉంటే, వాటికి ఏడాది పొడవునా అవసరమయ్యే పశుగ్రాసం పరిమాణాన్ని ముందుగానే అంచనా వేయాలని తెలిపారు. ఎండు గడ్డి, పచ్చి పశుగ్రాసం, మిశ్రమ పశుగ్రాసం తయారీ, తదితర సదుపాయాలను సమగ్ర ప్యాకేజీలో భాగంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు శాఖల వారీగా బతుకమ్మ కార్యక్రమాల రోజువారీ షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తూ, అక్టోబర్ 18న పెవిలియన్ గ్రౌండ్స్లో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాన కూడళ్లలో పూల బతుకమ్మలను ఏర్పాటు చేయాలని, ట్యాంక్ బండ్లు, చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను గ్రామ పంచాయతీలు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ ఐలాండ్లను అందంగా అలంకరించి బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని, ఏరియా ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు ఆరోగ్య కేంద్రాల్లో బతుకమ్మ వేడుకల వాతావరణం కల్పించాలని సూచించారు. ఆడపిల్ల జన్మించిన సందర్భాల్లో మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించడం ద్వారా బాలికల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని తెలిపారు. ఆసుపత్రుల ప్రసూతి వార్డుల్లోనూ బతుకమ్మ సంబరాలు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో బతుకమ్మ ఇతి వృత్తంతో విద్యుద్దీపాలంకరణలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. దేవాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ బతుకమ్మ పండుగ ప్రత్యేకతను ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు, చిన్నారులను భాగస్వాములను చేస్తూ క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాలల సంరక్షణ గృహాలు, వృద్ధాశ్రమాలను సందర్శించి అక్కడి వారిని కూడా బతుకమ్మ వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. బతుకమ్మ కార్యక్రమాల సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ ట్చ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నిజాముద్దీన్‌కు ముస్లింలు ఘన సన్మానం..

**తల్లాడ, అక్టోబర్ 12 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులుగా నియామకం అయిన షేక్ నిజాముద్దీన్ కు సోమవారం తల్లాడ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముస్లిం మత పెద్దలు సదర్ అక్బర్, మౌలానా, ముజిద్ రెహమాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లింలకు ఈ పదవి రావడం హర్షనీయమన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ముస్లింలను గుర్తించి ఈ పదవి ఇవ్వటం పట్ల ముస్లిం సోదరులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి ముస్తఫా, పటాన్ నాగులుమీరా, ఏన్కూర్ షేక్ నిజాముద్దీన్, డాక్టర్ సైదా ఖాజా మియా, షేక్ చాంద్ పాషా,



జానీ, షేక్ జానీమియా, కాసింసా గిడ్డే, మాజీ నాయక్ సదర్ షేక్ మెహరాజ్, షేక్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 5 మంచినీటి మినీ ట్యాంకులు ప్రారంభం

**– ప్రజల మంచినీటి కష్టాలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి**

**– ప్రజల తాగునీటి ఇబ్బందుల పరిష్కారమే లక్ష్యం**

**– సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**



**బోనకల్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** బోనకల్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించి, వారికి మెరుగైన మంచినీటి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా బోనకల్ గ్రామపంచాయతీ ముందుకు సాగుతోంది. గ్రామంలో మంచినీటి కొరతను తగ్గించేందుకు సంస్థ సహకారంతో మొత్తం 12 మినీ మంచినీటి ట్యాంకులను నిర్మిస్తుండగా, అందులో భాగంగా ఒకేరోజు ఐదు మినీ ట్యాంకులను సోమవారం ప్రారంభించడం సంతోషంగా ఉందని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ ప్రాంతాల్లో మినీ ట్యాంకు లను ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్యను కొంతమేర తగ్గించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.గ్రామంలోని వివిధ కాలనీలు, దేవాలయాల పరిసరాలు, రైతులకు అవసరమైన ప్రాంతాలు, స్మశానవాటిక సమీపంలో ప్రజలకు ఉపయోగపడేలా ఈ మినీ ట్యాంకులను ఏర్పాటు చేయడం విశేషం. ఒకేరోజు ఐదు మినీ ట్యాంకులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం గ్రామాభివృద్ధిలో కీలకమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కార దిశగా..**

గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంచినీటి కొరత కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అక్కడ ఒక మినీ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న స్థానికులకు ఈ ట్యాంకు ఉపయోగకరంగా ఉండనుంది.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాలనీల వారీగా సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలు ప్రజలకు ఊరటనిస్తున్నాయి.

**ముత్యాలమ్మ, తిరుపతమ్మ అమ్మవార్ల ఆలయాల వద్ద మినీ ట్యాంకు**

ముత్యాలమ్మ, తిరుపతమ్మ అమ్మవార్ల ఆలయాల వద్దకు వచ్చే భక్తులు, స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్కడ ఒక మినీ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. ఆలయాలకు పూజలు, మొక్కులు, ఇతర కార్యక్రమాల కోసం వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండటం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ప్రజల ఆధ్యాత్మిక అవసరాలతో పాటు ప్రాథమిక సౌకర్యాలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ఈ ట్యాంకును ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**శివాలయం సెంటర్ వీధిలో మంచినీటి సౌకర్యం**

గ్రామంలోని శివాలయం సెంటర్ వీధిలో మరో మినీ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు, ఆ వీధి మీదుగా రాకపోకలు సాగించే వారికి తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది.ప్రజలు రోజువారీ అవసరాల కోసం మంచినీటి ఇబ్బందులుఎదుర్కోకుండా ఉండేందుకు ఇలాంటి సదుపాయాలు ఎంతో అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నా రు.

**రైతుల అవసరాలను గుర్తించి మంచినీటి ట్యాంకు ఏర్పాటు**

మంచినీళ్ల బాయి సమీపంలో రైతుల అవసరాల కోసం మరో మినీ మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు, ఆయా ప్రాంతాల్లో పనిచేసే వారికి తాగునీటి సౌకర్యం అందుబాటు లో ఉండాలనే ఉద్దేశం తో ఈ ట్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామాభివృద్ధి అంటే కేవలం నివాస ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించడమే కాకుండా, గ్రామ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే రైతుల అవసరాలను కూడా గుర్తించడం. ఈ ఆలోచనతో రైతులకు ఉపయోగపడే ప్రాంతంలో మినీ ట్యాంకును ఏర్పాటు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**స్మశానవాటిక సమీపంలో తాగునీరు, స్నానాల కోసం ప్రత్యేక సదుపాయం**

గ్రామ స్మశానవాటిక సమీపంలో తాగునీటి అవసరాలతో పాటు అంత్యక్రియలకు వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు స్నానాలు చేసుకునేందుకు వీలుగా మరో మినీ ట్యాంకును ఏర్పాటు చేశారు. సాధారణంగా అంత్యక్రియల సమయంలో అక్కడికి వచ్చే ప్రజలు నీటి సౌకర్యం కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉంటాయి.గ్రామంలో ప్రతి ప్రాంతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృక్పథంతో ఇలాంటి పనులు చేపట్టడం మంచి పరిణామమని పలువురు పేర్కొంటున్నారు.

**ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సహకారంతో మొత్తం 12 మినీ ట్యాంకుల నిర్మాణం**

గ్రామంలో మంచినీటి కొరతను తగ్గించేందుకు సంస్థ సహకారంతో మొత్తం 12 మినీ మంచినీటి ట్యాంకులను నిర్మిస్తున్నామని సర్పంచ్ బానోతు జ్యోతి కొండ తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఐదు ట్యాంకులను ప్రారంభించామని, ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**ప్రజల సంతోషం.. గ్రామాభివృద్ధికి మరో ముందడుగు**

ఒకేరోజు ఐదు మినీ మంచినీటి ట్యాంకులు ప్రారంభం కావడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే ప్రాంతాల్లో నీటి సదుపాయాలు కల్పించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో.గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు.. యార్లగడ్డ కుమారి, మరీదు శేషు, అంతోటి శ్రీను, పోటు వెంకటేశ్వర్లు, అంతోటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరుపుల లావణ్య, ఉప్పర శ్రీను, షేక్ నౌషిన్, మరియు గ్రామ పెద్దలు.. సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బొమ్మ కంటి రంగారావు, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు నాగేశ్వరరావు, సత్యనారాయణ,రమేష్ ,శ్రీను,పుల్లయ్య,శ్రీను,రమేష్,శ్రీనివాస ప్రసాద్,ఆంజనేయులు, బండి వెంకటేశ్వర్లు, ఒరుగు నరసింహారావు, టైగర్ విజయ్, గద్దె రామారావు మరియు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు, స్థానిక గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.



# కల్లూరు

కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ

## పోట్రు కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ నాయకులు కేవీ..



**తల్లాడ, అక్టోబర్ 12 (మనం న్యూస్):**తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్రూ శ్రీనివాసరావు కుటుంబాన్ని తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) పరామర్శించారు. సోమవారం పోట్రూ శ్రీను తండ్రి ప్రకాష్ రావు ఇటీవల మృతి చెందటంతో ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమ్మినేని హాజరై ప్రకాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పేరసాని నరసింహారావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. యాకుబ్ పాషా, పడాల లక్ష్మణ్ ఉన్నారు.

## వైరాలో నేడు విద్యుత్ అంతరాయం

**వైరా, అక్టోబర్ 12(మనం న్యూస్):** వైరా పట్టణంలోని శబరి వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న 100 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌గా మార్చనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ పనులు అక్టోబర్ 13, మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ సమయంలో గాంధీ చౌక్, సత్రం బజార్, వాసవి థియేటర్ రోడ్డు, బాలాజీ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు అంతరాయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.

## ఫ్లెక్సీల ధ్వంసంపై ఎస్ఐకు ఫిర్యాదు



**వైరా, అక్టోబర్ 12 (మనం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పై కాంగ్రెస్ నాయకుడు పెరుగు ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా ఎస్ఐ పి రామారావుకు వినతిపత్రం అందజేశారు.దసరా పండుగ సందర్భంగా అభిమానంతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఒక్కటి కూడా వదలకుండా చింపివేయడం పిరికిపంద చర్య అని పెరుగు ప్రసాద్ అన్నారు. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అవమానించే విధంగా ఉందని పేర్కొన్నారు.ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్టీ అధిష్ఠానం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వేముల రత్నాకర్ పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..
కొత్తగూడెం
కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం, అంతర్జాతీయ బాలికా దినోత్సవంపై న్యాయ చైతన్య సదస్సు





కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 12 (మనం న్యూస్) : లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి యం. రాజేందర్ ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చల్లగాలి సాహితి చుంచుపల్లి హైస్కూల్‌లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం, అంతర్జాతీయ బాలికా దినోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిడిని అధిగమించడం, ఆత్మవిశ్వాసంతో ఉండటం, సమస్యలను పెద్దలతో పంచుకోవడం వంటి అంశాలను వివరించారు. బాలికల విద్య, సమాన హక్కులు, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించారు. అలాగే పోక్సో చట్టం--2012, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై వివరించి, బాలల హక్కులను పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సీఐ సముద్రాల జితేందర్‌కు బీజేపీ నాయకుల అభినందనలు

**– పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 12 (మనం న్యూస్):** పట్టణ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సముద్రాల జితేందర్‌ను భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ జితేందర్‌కు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐని కలిసి అభినందించడం ద్వారా పోలీసు శాఖతో మర్యాదపూర్వక సంబంధాలను కొనసాగించే దిశగా బీజేపీ నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం వంటి అంశాల ప్రాధాన్యతను నాయకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నోముల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కర్ రాజశేఖర్, ఓబీసీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, రాజేష్, మహిళా మోర్చా నాయకురాలు బొందుగుల డాక్టర్ యామిని, భూక్యా పూర్ణతో పాటు పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నిఘా బలోపేతం

- 467 సీసీటీవీలతో నిరంతర పర్యవేక్షణ
- కమాండ్ సెంటర్ ప్రారంభం
- నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతికతపై ఎస్పీ రోహిత్ రాజు దృష్టి







**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 12 (మనంన్యూస్):** జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆధునిక నిఘా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు.

**467 కెమెరాలతో నిఘా**

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలతో పాటు పోలీస్ స్టేషన్లలోని కెమెరాలను ఈ కేంద్రానికి అనుసంధానించారు. ప్రస్తుతం మొత్తం 467 కెమెరాల ద్వారా ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను ఒకే కేంద్రం నుంచి పర్యవేక్షించే అవకాశం ఏర్పడింది. అనుమానాస్పద కదలికలను గుర్తించడం, నేరాలకు సంబంధించిన ఆధారాలను సేకరించడం, ఘటనలు జరిగినప్పుడు స్పందనను వేగవంతం చేయడంలో ఈ వ్యవస్థ ఉపయోగపడనుంది.

మరిన్ని కెమెరాల ఏర్పాటుకు ఆదేశం

ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నేరాల నియంత్రణ, గుర్తింపు, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

**పర్యావరణ పరిరక్షణకు మొక్కలు**

కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బైక్ చోరీ కేసు ఛేదన

- చోరీకి గురైన ద్విచక్ర వాహనం రికవరీ
- టాస్క్‌ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసుల సంయుక్త చర్యలు



**కొత్తగూడెం క్రైమ్ , అక్టోబరు 12 (మనం న్యూస్):** లక్ష్మీదేవిపల్లి ప్రాంతంలో జరిగిన ద్విచక్ర వాహన చోరీ కేసును టాస్క్‌ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులు ఛేదించారు. ఈ కేసులో జయశంకర్ కాలనీకి చెందిన తాటి బుజ్జిబాబు (33)ను అరెస్ట్ చేసి, చోరీకి గురైన హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 174/2026 కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు చేపట్టిన చర్యల్లో నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. గతంలో రాగి లోహం చోరీ, ద్విచక్ర వాహన చోరీతో పాటు హత్య కేసులోనూ అతనిపై కేసులు నమోదయ్యాయి. జైలు నుంచి విడుదలైన అనంతరం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అతడు, ఆదాయం తన అవసరాలకు సరిపోవడం లేదనే కారణంతో చోరీకి పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 3న లక్ష్మీదేవిపల్లిలోని బావర్చి సెంటర్ సమీపంలో బిల్లా పాన్ షాప్ వద్ద నంబరు పలక లేని హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌ను గుర్తించాడు. బైక్ యజమానితో పరిచయం పెంచుకుని, అతనికి మద్యం తాగించిన అనంతరం తాళం తీసుకుని వాహనంతో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. చోరీ చేసిన మోటార్‌సైకిల్‌ను విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్టోబరు 10న బయటకు తీసుకెళ్లగా, పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను గమనించి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకుని విచారించగా, బైక్ చోరీ చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసును సమన్వయంతో ఛేదించిన టాస్క్‌ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.ప్రజలకు పోలీసుల సూచన వాహనాలను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చోరీ ఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. తమ వాహనాలు లేదా ఇతర ఆస్తులు చోరీకి గురైతే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

# శ్రీ మధుర మీనాక్షి దేవి అలంకరణలో స్వర్ణ దుర్గమ్మ

**– శరన్నవరాత్రి ఉత్సవాల్లో విశేష పూజలు, చండీ హోమం.. భక్తులతో కిటకిటలాడిన ఆలయం**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 12 (మనం న్యూస్) :** పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వర్ణ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించగా, రాత్రి శ్రీ మధుర మీనాక్షి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మంగళవాయిద్యాలు, తీర్థపు బిందె కార్యక్రమం, నిత్యార్చనతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం అమ్మవారికి పంచామృత స్నపనం, పీఠార్చన, అనుష్ఠానాలతో పాటు విశేష హోమం, చండీ హోమం భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, మహాలక్ష్మి, దుర్గా పూజలు, చండీ సప్తశతీ పారాయణం, వివిధ అనుష్ఠానాలు, పీఠపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

**శ్రీ మధుర మీనాక్షి దేవిగా అమ్మవారి దివ్య దర్శనం**

రాత్రి 8 గంటలకు శ్రీ స్వర్ణ దుర్గ అమ్మవారు శ్రీ మధుర మీనాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మధురైలో కొలువై ఉన్న శ్రీ మీనాక్షి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతూ, తన కరుణాకటాక్షాలతో భక్తులను అనుగ్రహించే తల్లిగా ప్రసిద్ధి చెందారు. చేప ఆకారాన్ని పోలిన విశాలమైన నేత్రాలతో భక్తులపై అపారమైన కరుణను ప్రసరింపజేస్తూ, మానవులలో మానవత్వాన్ని పెంపొందించి, అందరికీ ఆనందాన్ని ప్రసాదించే కరుణాసముద్రిగా అమ్మవారిని భక్తులు ఆరాధిస్తారు. శ్రీ మధుర మీనాక్షి దేవి అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి 10 గంటలకు మహాహారతి నిర్వహించి, పూజా కార్యక్రమాలను ముగించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం కార్యక్రమాల అనంతరం ఆలయాన్ని మూసివేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ విశేష పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

కార్యనిర్వహణాధికారి

# లక్ష్మీదేవిపల్లిలో బాబా ట్రేడ్ ఫేర్స్ ఎగ్జిబిషన్'ను ప్రారంభించిన సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి,అక్టోబర్ 12 (మనం న్యూస్):** రోజువారీ యాంత్రిక జీవనం, నిరంతర పని ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు ఆహ్లాదకరమైన వినోద వేదికలు ఎంతో అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. దసరా, దీపావళి తదితర పండుగల సీజన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో బాబా ట్రేడ్ ఫేర్స్ పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎగ్జిబిషన్'ను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపేందుకు, చిన్నారులకు చక్కని ఆటవిడుపును అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రజలు ఒకే చోట వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేయడంతో పాటు మంచి వినోదాన్ని పొందేందుకు ఇది చక్కటి అవకాశమని పేర్కొన్నారు. మొత్తం 45 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శనను ప్రజలు, చిన్నారులు వినియోగించుకుని మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోర్స వీరబాబు, పడిగ రాంబాబు, కళ్యాణి, లక్ష్మినర్సు, కనకరాజు,లైలా ఎస్సై అఖిల, ఎగ్జిబిషన్ నిర్వాహకులు షఫి, రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణ మార్చ్‌లో పాల్గొన్న అజ్మీర సురేష్ నాయక్

**– ఓటు హక్కుల పరిరక్షణ కోసం నిరసన.. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 12(మనం న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఓటు హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ మార్చ్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు హక్కు ద్వారానే ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడంతో పాటు, దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అవుతారని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగేలా పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు విద్యార్థులు, యువత ప్రజాస్వామ్యబద్ధంగా తమ గళాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న అజ్మీర సురేష్ నాయక్, ఓటు హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా కృషి చేయడంలో విద్యార్థి సంఘం ముందుంటుందని తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ మార్చ్‌లో పాల్గొనడం ద్వారా ఓటు హక్కుల పరిరక్షణకు సంబంధించిన తమ వైఖరిని స్పష్టం చేశామని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి యువత నిరంతరం కృషి చేయాలని అజ్మీర సురేష్ నాయక్ పేర్కొన్నారు.

# విలేకరుల సమస్యలకు వేదికగా ప్రెస్ క్లబ్.. రూమ్ కేటాయించాలని వినతి



**సుజాతనగర్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** సుజాతనగర్ మండలంలోని విలేకరుల కోసం ప్రెస్ క్లబ్ రూమ్ కేటాయించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కృష్ణ ప్రసాద్‌కు విలేకరులు వినతిపత్రం అందజేశారు. విలేకరుల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు స్థానిక సమస్యలపై చర్చించడం, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రెస్ క్లబ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ప్రస్తుతం విలేకరులకు సమావేశాలు, మీడియా సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక వేదిక లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని మీడియా సంస్థలకు చెందిన విలేకరులు సమన్వయంతో పనిచేసేందుకు ప్రెస్ క్లబ్ రూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ రూమ్ 21వ డివిజన్ పరిధిలో ఉండటంతో స్థానిక కార్పొరేటర్ కూడా ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారని విలేకరులు తెలిపారు. రూమ్‌ను ప్రెస్ క్లబ్‌కు కేటాయిస్తే సుజాతనగర్ మండలంలోని విలేకరులందరికీ అందుబాటులో ఉండటంతో పాటు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విలేకరుల అవసరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ రూమ్ కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి : కార్పొరేటర్ గుర్రం

**- అమ్మవారిని దర్శించుకున్న 47వ డివిజన్ కార్పొరేటర్**
**- ఆలయంలో ప్రత్యేక పూజలు**



**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** దసరా నవరాత్రులు ప్రశాంత పూరిత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. పాత పాల్వంచ ప్రసిద్ధ శ్రీ భవానీ శంకర సమేత అమ్మవారిని కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన కార్పొరేటర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. డివిజన్ ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలగాలని కార్పొరేటర్ అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## అమ్మను పూజిస్తే అష్టైశ్వర్యాలు లభిస్తాయి

**- పలు శరన్నవరాత్రి మండపాలను సందర్శించిన కొత్వాల**





**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** అమ్మ కరుణ స్వరూపిణి. అమ్మను పూజిస్తే సకల కష్టాలు తొలగి, అష్టైశ్వర్యాలు లభిస్తాయని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం మండపాల్లో కొలువు తీర్చి, పూజలు చేశారు. పాల్వంచ పట్టణం పరిధిలోని పలు మండపాలను కొత్వాల సందర్శించి, పూజల్లో పాల్గొన్నారు. పాల్వంచ వ్యాప్తంగా జగన్నాథపురం పెద్దమ్మగుడి, పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం, సంజయ్ నగర్‌లోని మహాలక్ష్మమ్మతల్లి దేవాలయం, బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వరస్వామి దేవాలయం, శివనగర్‌లో ఏర్పాటు చేసిన మండపం, బొల్లోరిగూడెంలో ఏర్పాటు చేసిన మండ పాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో విజయాలను చేకూర్చే దైవం అమ్మవారు అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, నూకల సరిత, సింధు తపస్వి, కొత్వాల సత్యనారాయణ, కొండం వెంకన్న, నూకల రంగారావు, శనగ రామచందర్, అశ్విని కుమార్, వై. వెంకటేశ్వర్‌రావు, చింతా నాగరాజు, వనమా సంపత్ కుమార్, బూసి శ్రీను, వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, చిన్న పండు, సంతోష్ రెడ్డి (బబ్లూ), కంచర్ల బాలకృష్ణ, పాల్గొన్నారు.

## ఉపాధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి : జెడ్పీ సీఈవో

**- వి.బి.జి. రామ్ జీ పథకంపై సమీక్ష సమావేశం**



**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** ప్రభుత్వ నిబంధనలు కనుగుణంగా ఉపాధి పనులను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సీఈఓ బి నాగలక్ష్మి ఆధ్వర్యంలో వి.బి.జి. రామ్ జీ పథకానికి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో చేపట్టవలసిన పనులపై పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజారావు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఫామ్ ఫండ్స్, సోక్ పిట్స్, రీచార్జ్ పిట్స్ వంటి నీటి సంరక్షణ పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మెటీరియల్ కాంపోనెంట్‌కు అవకాశం ఉన్న పనులను గుర్తించి, గ్రామపంచాయతీల అభివృద్ధికి ఉపయోగపడే శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజారావు, ఎంపీఓ షేక్ షబ్నా, ఏపీఓ రఘుపతి, ఈసీ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్య వైశ్యుల శ్రేయస్సే లక్ష్యం

**- శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా - వివాహ సహాయ ట్రస్ట్**
**- 47 మందికి 2 లక్షల 50వేల వితరణ**



**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ వాసవి భవన్ యందు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా వివాహ సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో 47 మంది పేద, ఆర్యవైశ్య విద్యార్థినీ, విద్యార్థులకు చదువు, వివాహ సహాయం నిమిత్తం మొత్తం రూ. 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. సహాయం పొందిన వారిలో డాక్టర్, ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, ఇంటర్, 10వ తరగతి, 9వ తరగతి, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులున్నట్లు వివరించారు. కొత్తగూడెంకు చెందిన ఒక నిరుపేద ఆర్యవైశ్య యువతికి వివాహం కుదిరిన సందర్భంగా ఆమెకు తాజాగా సోమవారం వివాహ సహాయం అందించారు. ఆమె తండ్రి బట్టల కొట్లో గుమాస్తాగా పనిచేస్తున్నారు. ఈ ట్రస్ట్ 2012 సంవత్సరంలో చారుగుండ్ల దేవి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించబడి, అప్పటి నుండి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ముఖ్య అతిథులుగా ట్రూ జోన్ క్లీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ చారుగుండ్ల భవాని సురేష్, డా. తాడికొండ ప్రవీణ్ కుమార్, పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మొదటి నుండి చివరి వరకు వంకదార నరసింహ కుమార్ వ్యాఖ్యాతగా (యాంకరింగ్) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చిల్లంచర్ల గిరిధర్, కోశాధికారి మిట్టపల్లి నరసింహారావు, కార్య నిర్వహణ కార్యదర్శి షేగు జనార్దన్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల రోజాలక్ష్మి, కంటాల వెంకటేశ్వరరావు, పసుమర్తి నాగేశ్వరరావు, గూడెపు శ్రీనివాస్, నల్లమల్లి లక్ష్మణమూర్తి, సంకా రవికుమార్, ధారా నరసింహారావు, కండే ప్రకాష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 2 దశబ్దాల అనంతరం కలయిక**
**- గురువులకు ఘన సత్కారం**





**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** ఇరవై సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మానించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పట్టణ పరిధి గట్టాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో కుటుంబ సభ్యులతో పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గత స్మృతులను నెమరు వేసుకున్నారు. బాల్యంలో అనుభవించిన గత స్మృతులు, ఉపాధ్యాయులతో వారికున్న తత్సంబంధాలను గుర్తు చేసుకొని, ఆనంద డోలికల్లో తేలిపోయారు. తమకు విద్యనందించి, పాఠాలు బోధించిన గురువులతో సరదాగా గడిపారు. నృత్యాలు చేసారు. ఉపాధ్యాయులను సత్కరించి, బహుమతులు అందజేశారు. మొక్కను బహూకరించి, ఘనంగా సన్మానించుకున్నారు. గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ఇనుపనూరి దానమ్మ, శనగ రామచందర్ రావు, షేక్ సలీం, మాధవి, ముంతాజ్ బేగం లను ఘనంగా సన్మానించి, గురువులపై వున్న గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు. సాధారణంగా ఉన్నత చదువులు, ఆపై చదువుకున్న పూర్వ విద్యార్థులే గెట్ టు గేదర్ ప్రోగ్రాంను కండక్ట్ చేస్తారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, డిప్లమో, ఇంజనీరింగ్ చదువుకున్న వారు మంచి పొజిషన్ లో వున్న విద్యార్థులే గెట్ టు గేదర్ ప్రోగ్రాంను జరుపుకుంటారు. కాని, ఈ పూర్వ విద్యార్థులు ఒకటి నుండి ఏడు తరగతుల వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఇరవై సంవత్సరాల అనంతరం కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకోవడం విశేషం. అందులోనూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల కలయిక కొంచెం కష్టతరమే. కానీ, గట్టాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వం. పూర్వ విద్యార్థులు గెజిటెడ్ ర్యాంకుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారుండడం విశేషం. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బండి ద్రావ్య, ప్రదీప్, సంధ్య, బేబి, అనూష, నవీన్, సరిత, నాగార్జున, సాయిరాం, నరేష్, మైబూబి, యాస్మిన్, నజీర్, విజయ, షమీన, కవిత, సందీప్, సైదులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్
- దమ్మపేట మండల ప్రజావాణిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి
- మండలంలోని 230 చెరువుల నీటి నిల్వలపై ఆరా
- ప్రజావాణిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి



**దమ్మపేట, అక్టోబర్ 12(మనం న్యూస్) :** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులను ఆదేశించారు. సోమవారం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణికి హాజరైన వివిధ శాఖల అధికారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం మండలంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావం తో తాగునీటి సరఫరా, చెరువుల నీటి నిల్వలు, వ్యవసాయ పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులను తాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారుల ద్వారా మండలంలోని 230 చెరువుల నీటి నిల్వల వివరాలను తెలుసుకున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే నీటి నిల్వలు తక్కువగా ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నీటి నిల్వల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులను రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాలకు హాజరవుతున్న రైతుల సంఖ్య, వారికి అందిస్తున్న సలహాలపై ఆరా తీశారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులను ఫారెస్ట్--రెవెన్యూ సంయుక్త సర్వేలు, భూ రీసర్వే పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంయుక్త సర్వేలను నిర్దేశిత విధానాల ప్రకారం చేపట్టాలని, సర్వేలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రజావాణికి ప్రజలు తక్కువ సంఖ్యలో హాజరవుతున్న అంశంపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి వారం ఎంతమంది దరఖాస్తుదారులు వస్తున్నారు. మండల స్థాయిలో పరిష్కరించగల సమస్యల కోసం ప్రజలు జిల్లా కేంద్రంలోని ప్రజావాణికి ఎందుకు వస్తున్నారు. అనే వివరాలను ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రజావాణి కార్యక్రమంపై గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని యువత సహకారంతో సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను మండల స్థాయిలోనే అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో దమ్మపేట తాహశిల్దార్ మురళి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు - కొత్వాల
- వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేసిన మంత్రులు
- జగన్నాధపురం రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** ఎల్ నినో ప్రభావం తీవ్రరూపం దాల్చుతున్న ప్రస్తుత తరుణంలో వరికి ప్రత్యామ్నాయ పంటలు, రెండు నెలల కంటే తక్కువ కాలంలో పండే పంటలను వేసుకోవాలని ప్రభుత్వం, అధికారులు సూచిస్తున్నారని, రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు పంటలు వేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని రైతులకు వివరించేందుకు, సోమవారం సచివాలయం వేదికగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజులతోపాటు వ్యవసాయ శాఖ అనుబంధంగా ఉన్న అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు తిలకించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతువేదికలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో విద్యుత్ వాడకం ఎక్కువ అయిందని, విద్యుత్ తయారీ తక్కువగా ఉన్నందున రైతులు తక్కువ కాలంలో పండే పంటలనే వేసుకోవాలని అన్నారు. డిసెంబర్ నెల నుండి ఎల్ నినో దుష్ఫలితాలు ఎక్కువగా ఉండే ప్రమాద సూచనలను ప్రభుత్వం, అధికారులు చెబుతున్నారని, రైతులు అప్రమత్తంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి శంభోశంకర్, ఉద్యానవన శాఖ ఎ.ఇ.ఓ. కోటేశ్వరరావు, విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ వ్యవసాయ శాఖ ఎ.ఇ.ఓ.లు. రైతులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**దమ్మపేట,అక్టోబర్ 12(మనం న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలోని డీఎంఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దారా మల్లికార్జునరావు, భానుమతి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పేదింటి క్రీడా ఆణిముత్యం అంజూ శ్రీ



**ములకలపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** పేదింటి నుంచి జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణిగా ఎదిగిన గొడ్ల అంజూశ్రీ మారుమూల ప్రాంతం నుంచి వచ్చి, అంకితభావంతో అద్భుతాలు సృష్టించవచ్చు అని నిరూపించింది. ములకలపల్లిలోని వైఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన పేదింటి బిడ్డ గొడ్ల అంజూశ్రీ, జాతీయ స్థాయిలో కబడ్డీ ప్లేయర్‌గా రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. అశ్వారావుపేట వేదికగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కొత్తగూడెం జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అంజూశ్రీ, అద్భుతమైన ఆటతీరుతో జట్టును భారీ విజయాల దిశగా నడిపించింది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, మారుమూల ప్రాంతం నుంచి వచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంటున్న ఈ యువ క్రీడాకారిణి ప్రయాణం ఎంతో మంది యువతకు స్ఫూర్తిదాయకం. పేదరికమే విజయానికి ఎప్పుడూ అడ్డంకి కాదని, పట్టుదల ఉంటే ఏ శిఖరాన్నయినా అధిరోహించవచ్చని అంజూశ్రీ నిరూపించింది. ఇలాంటి క్రీడాకారిణులు మన ప్రాంతం నుంచి మరిన్ని రావాలని, వారికి ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం లభించాలని, అంజూశ్రీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కోరుకుందాం.

## “పొంగులేటి శీనన్న యువనేస్తం”




**ములకలపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే యువతకు, ఒక్కొక్కరికి రూ.40 వేల విలువైన ఉచిత ఆన్‌లైన్ కోచింగ్. సోమవారం నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయి. రిజిస్టర్ చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగ ఆశావాహులకు ఏడాది పాటు ఉచిత ఆన్ లైన్ కోచింగ్. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు “పొంగులేటి శీనన్న యువనేస్తం” కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి.ఎస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, అర్.సి ఎగ్జామ్స్ భాగస్వామ్యంతో ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను అందించనున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతీ యువకులు సోమవారం నుండి https://psryuvanestham.in/ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని రిజిస్టర్ చేసుకోగలరు. రిజిస్టర్ చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగ ఆశావాహులకు , ఏడాది పాటు రూ.40 వేల విలువైన కోచింగ్‌ను ఆన్‌లైన్‌లో ఉచితంగా అందించడం జరుగుతుంది. గ్రూప్ I, II, III, IV, ఎస్సై, కానిస్టేబుల్, పంచాయతీరాజ్, ఫారెస్ట్, రైల్వే, బ్యాంకింగ్, డీఎస్సీ వంటి వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా అన్ని సబ్జెక్టుల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నారు. ఉద్యోగం సాధించాలనే యువత ఆకాంక్షలకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సీఐ కిష్టయ్య



**భద్రాచలం, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ కిష్టయ్య భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యు లు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని ఆత్మీయంగా పలకరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రభుత్వ భూములను కాపాడాలి

### గోండ్వానా సంక్షేమ పరిషత్ డిమాండ్

### ఐటీడీఏ ఎదుట ఘనంగా ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు



**భద్రాచలం, అక్టోబర్ 12( మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో ఎల్టీఆర్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గోండ్వానా సంక్షేమ పరిషత్ ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య డిమాండ్ చేశారు. భద్రాచలం ఐటీడీఏ ధర్నా చౌక్ వద్ద సోమవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి సొందే వీరయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ఐటీడీఏ పీవో తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వ న్యాయ కళాశాల (లా కాలేజ్)ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఎదురుగా ఉన్న దాదాపు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని 1996 కంటే ముందు నుంచే హెలిప్యాడ్‌గా గుర్తించారని, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పర్యటన సమయంలో ఇక్కడే హెలికాప్టర్ దిగేవారని గుర్తుచేశారు. చారిత్రక ప్రాధాన్యం గల ఆ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్, సబ్ కలెక్టర్ ఆ స్థలాన్ని స్వయంగా పరిశీలించి సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలన్నారు. గిరిజన మార్ట్ పక్కన గల జీసీసీ ప్రభుత్వ స్థలాన్ని కొందరు వలస గిరిజనేతరులు చట్టవిరుద్ధంగా ఆక్రమించి నిర్మించిన షెడ్డును సోమవారం ఉదయం ఐటీడీఏ పీవో, పంచాయతీ ఈవోల ఆధ్వర్యంలో జేసీబీతో నేలమట్టం చేయడం అభినందనీయమన్నారు. అదే రీతిలో భద్రాచలం పట్టణంలో అనేక చోట్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని, ఆ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, పూనెం నాగేశ్వరరావు, ఏఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సున్నం సుబ్బయ్య, నాయకులు కుంజా లక్ష్మయ్య, పాయం సన్యాసి, కారం సాయమ్మ, కుంజ ఈశ్వరమ్మ, తుర్రం తులసి, మడివి సోమయ్య, కారం మల్లయ్య, మడకం రాము తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ, పీజీ నూతన ప్రవేశాలకు 13 చివరి తేదీ

### భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్



**భద్రాచలం, అక్టోబర్ 12( మనం న్యూస్):** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ కోర్సుల్లో నూతన ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు అక్టోబర్ 13, 2026లోగా అడ్మిషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భద్రాచలం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. జాన్ మిల్టన్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మంగళవారం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ సూచించారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలోని స్టడీ సెంటర్ ఫోన్ నెంబర్లు 6301775925, 7382 929639, 9949581 467 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## మహాసభల బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, అక్టోబర్ 12( మనం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర డీఎస్సీ మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమ య్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్న మహాసభల బ్రోచర్‌ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రవ ంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, సంఘం నాయకులు సమన్వయంతో పనిచేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీమోహన్, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పి. లక్ష్మీనారాయణ, రాజా శ్రీనివాస్, పూర్వ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు ఎ. వెంకట్ తదితరులు పాల్గొన్నారు. మహాసభల నిర్వహణకు ఉపాధ్యాయులు, సంఘం నాయకులు, విద్యారంగ అభివృద్ధిని ఆకాంక్షించే వారందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## నారాయణరావుపేట సర్పంచ్ అవినీతిపై విచారణ జరపాలి

### - కలెక్టర్, డిపిఓ లకు వినతిపత్రం అందజేసిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు





**దుమ్ముగూడెం అక్టోబర్ 12 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి, వివిధ అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సర్పంచ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నారాయణరావుపేట గ్రామపంచాయతీ గ్రామ ఉప సర్పంచ్ రూప రాధా, వార్డు సభ్యులు గ్రామస్థులు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సర్పంచ్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో అనేక అవకతవకలకు పాల్పడుతూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో గ్రామసభలు నిర్వహించకుండా,ఎలాంటి పాలకవర్గ తీర్మానాలు లేకుండా, పంచాయతీ రికార్డులను ఎవరికీ చూపించకుండా ఏకపక్షంగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పంచాయతీకి సంబంధించిన విషయాలపై ఉప సర్పంచ్‌కు ,వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని గ్రామ పంచాయతీ నిధులను అక్రమంగా డ్రా చేస్తూ సొంతానికి వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పరిధిలో చేపట్టిన 24 బిల్స్ లో 22 బిల్లు ఉప సర్పంచ్ కీ తెలియకుండా నిధులు డ్రా చేసారని ఉప సర్పంచ్ స్టాంప్ ని 8 నెలలు గడుస్తున్న ఇంకా తనకి ఇవ్వకుండా తన వద్ద ఉంచుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి సర్పంచ్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన జిల్లా పంచాయతీ అధికారిని అనూష ఈ పిర్యాదు పై విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కలెక్టర్, డిపిఓ లన కలిసిన వారిలో నారాయణ రావు పేట గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సీతమ్మ, ముగరాజు, శ్యామల, కొమరం జంపన్న, ఉబ్బ నాగమణి గ్రామస్థులు వున్నారు.

## గిరిజన హక్కులు, చట్టాల అమలుపై సమీక్ష చేపట్టాలి

### - ప్రజావాణిలో దరఖాస్తు చేసిన సర్పంచులు



**దుమ్ముగూడెం, అక్టోబర్ 12 (మనం న్యూస్ ):** గిరిజన హక్కుల పరిరక్షణ, గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న గిరిజన చట్టాల అమలు తీరుపై సమీక్ష చేపట్టాలని కోరుతూ దుమ్ముగూడెం మండల సర్పంచులు ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తుని అందజేశారు. 1/70 భూ బదలాయింపు నిబంధనలు, పీసా చట్టం1996, అటవీ హక్కుల చట్టం--2006, ఐదవ షెడ్యూల్ నిబంధనలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల భూములు, సంప్రదాయ హక్కులు, గ్రామసభ అధికారాలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి అర్హులైన గిరిజనులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్లైన్ చేసి మరలా మీ సేవా కేంద్రాల ద్వారానే ధృవీకరణ పత్రాలు పొందే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. కానీ దానికి భిన్నంగా తహసీల్దార్ చెక్ లిస్టు మీద ఆఫీసర్ల సంతకాలు తప్పనిసరి అని కొత్త నిబంధన పెట్టారని దీని వల్ల ధృవీకరణ పత్రాలు సకాలంలో చేతికి అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో సంబంధిత చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శక ాలు, స్థానిక ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మట్టా వెంకటేశ్వర రావు, సర్పంచులు శ్యామల రవివర్మ, రాజమ్మ,కంగాల వెంకటేష్,పొడియం సుబ్బారావు,కుర్సం రవి,సరియం ధనలక్ష్మి,ముర్రం విజయశ్రీ,వాగె ఖాదర్ బాబు, మడకం రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలను నిలిపి వేయాలి

**- తహసీల్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ధర్నా**





**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఇసుల లారీలను నిలిపి వేసి ధ్వంసమైన రహదారి నిర్మాణం చేపట్టాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేసారు. పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు తాతారావు నేతృత్వంలో తహసీల్ కార్యాలయం ఎదుట ఇసుక లారీలు నిలిపివేయాలని మహా ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్డు వేసే వరకు ఇసుక లారీలను నిలిపివేయాలని డిమాండ్ చేసారు. లారీల కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ఎంతో మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. లారీల కారణంగా ఇసుక దుమ్ము ధూళితో పలువురు ఊపిరితిత్తుల సమస్యలతో అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ప్రయాణం చేసే వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణం చేసే పరిస్థితి నెలకొందని వెల్లడించారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటున్నారని, అసలు ప్రజా పాలన ఎక్కడ ఉందో ఒకసారి ఈ మార్గంలో ప్రయాణం చేస్తే తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో నియోజకవర్గ ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని, రైతుల బాధలు వర్ణించ లేమన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయరని విమర్శించారు. సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు మానసిక వేధన పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు విద్యుత్ ఇవ్వాలని, రోడ్డు వేసే వరకు ఇసుక లారీలు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లబ్బాయి, అంబోజీ సతీష్, కుప్పాల నిరంజన్, కనుకు భద్రం, పలక రమేష్, రావుల కిషోర్, మామిడి రాజు, ఎడ్ల రామదాసు, కట్టం కన్నారావు, పాసికంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, మెంతుల నాగరాజు, రాట్నాల శ్రీరామ్మూర్తి, కొంగూరి సోమరాజు, బట్ట కొమరయ్య, గుమ్మల నరేంద్ర, ఎలకశీ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 17న తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

## - కరపత్రం విడుదల చేసిన తుడుందెబ్బ నాయకులు



**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) కార్యాలయం సమీపంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద సోమవారం తుడుందెబ్బ జిల్లా, మండల నాయకులు అక్టోబర్ 17న నిర్వహించనున్న చర్ల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం, చట్టాల పటిష్ట అమలు కోసం ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో పటిష్టంగా అమలు చేయాలని, 1996 పేసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరుల వలసలను అరికట్టాలని,ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలన్నింటినీ నిబంధనల ప్రకారం ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులు అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై ఎల్‌టీఆర్ చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. చర్ల మండల పరిధి నుంచి 1/70 చట్టాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించిన గిరిజనేతరులకు సంబంధించిన భూముల అంశాన్ని చట్టపరంగా పరిశీలించి, ఆదివాసీల హక్కులను పరిరక్షించాలి విజ్ఞప్తి చేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అమలులో ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారుల తీరుపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఏజెన్సీ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై, ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే చర్యలపై తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్టోబర్ 17న జరిగే చర్ల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, మండల అధ్యక్షులు పూనెం రవికిరణ్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు తాటి తేజశ్రీ, ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు తాటి శ్రీను, సరేం సందీప్, కార్యదర్శులు అలెం కిషోర్, పర్శిక వినయ్, సోషల్ మీడియా ఇన్‌చార్జీలు కోరం వేణు, ఇర్ప అరుణ్ తేజ్, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, సోయం సీతారాములు, పూజారి సంతోష్, కారం సాయి, తుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రంలో ఆదివాసీల వంటల ప్రదర్శన



**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** పోషణ మాసోత్సవాలలో బాగంగా చర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని తిమ్మిరి గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివాసీ మహిళలు వంటల ప్రదర్శన నిర్వహించారు. ఈ వంటల కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఆదివాసిలకు తెలిసిన అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలు, దుంపలతో రకరకాల వంటకాలను తయారు చేసారు. విప్పనూనెతో వంటకాలను వండి వంటలు పోటీలను వయసుతో సంబంధం లేకుండా నిర్వహించారు. మహిళలంతా ఆరోగ్యకరమైన మునగాకు, దోబి కూర, చిలకడదుంప ఆకు, కాకర ఆకు, గోంగూర, బొద్దికూర, పిండి కూర, చంచల కూర, ఎర్ర చీమలు, కోలా అన్నంలతో వంటలను తయారు చేసారు. ఉత్తమ వంటలకు బహుమతులను అందచేసారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ బందా స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మనం



# చర్ల

**చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం**

# రేగుంటలో టీబీ ఎక్స్-రే వైద్య శిబిరం



**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో సోమవారం రేగుంట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో టీబీ ఎక్స్-రే ఆరోగ్య వైద్య నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మందికి ఉచితంగా ఎక్స్-రేలు తీశారు.కార్యక్రమానికి ఏసిఎఫ్ క్యాంప్ డిపిసి ఎం కిరణ్, ఆర్ సాయి కుమార్, ఎస్ సీతారామయ్య హాజరై శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ ఎంతో విలువైన ఎక్స్-రే సేవలు ఇంటి వద్దకే వచ్చాయని, మద్యపానం, ధూమపానం చేసేవారు, టీబీ మందులు వాడుతున్నవారు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టిబి వ్యాదికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖరీదైన మందులు ఉచితంగా అందిస్తున్నందున ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు.సర్పంచ్ రాజు మాట్లాడుతూ రేగుంట గ్రామంలో ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ శిభిరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, సౌజన్య, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మూడవ రోజూ అదే జోరు..

**- వాడవాడలా ఘనంగా బతుకమ్మ సంబురాలు**

**- ముద్దపప్పు బతుకమ్మతో మహిళల సందడి**

**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** తెలంగాణ ఆడపడుచుల పూల పండుగ బతుకమ్మ సంబురాలు మూడో రోజు కూడా అదే జోరుతో కొనసాగాయి. వాడవాడలా, ఊరూరా బతుకమ్మ పాటలతో సందడి నెలకొంది. ఆశ్వయుజ శుద్ధ తదియ సందర్భంగా సోమవారం ముద్దపప్పు బతుకమ్మను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండే రంగురంగుల పూలతో త్రికోణాకారంలో బతుకమ్మలను అందంగా పేర్చారు. మధ్యలో గౌరమ్మను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గౌరమ్మకు ఇష్టమైన ముద్దపప్పు, పాలు, బెల్లంతో చేసిన చలివిడి ముద్దలు, గారెలను నైవేద్యంగా సమర్పించి, కుటుంబ క్షేమం కోసం మొక్కుకున్నారు. చర్లలోని శాంతి భవనం, పెద్దబావి, గణేష్ నగర్, పాతచర్ల, గొల్లకట్ట, విజయకాలని, లక్ష్మీకాలని, రాళ్లగూడెం తదితర ప్రాంతాలలో మహిళంతా ఒకచోట చేరి చప్పట్లు కొడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు.పూజ అనంతరం వాయనంగా నైవేద్యాన్ని ఒకరికొకరు పంచుకుని ఆత్మీయతను చాటుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడంతో బతుకమ్మ సంబురాలు కనువిందుగా సాగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సంఘాల నాయకురాళ్లు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## టేకులపల్లి జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టేకులపల్లి,అక్టోబర్ 11(మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ ఉపాధ్యాయులు వాసు,లాలు, మాధవరావు, భావనారాయణ, నారయ్య,అటెండర్ మక్బుల్ హాజరయ్యారు. పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ అజ్మీర జగన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఐక్యతను కొనియాడారు 23 ఏళ్ల తర్వాత కూడా పాఠశాలను, గురువులను మరువకపోవడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పూర్వ విద్యార్థులు సర్వేష్,లాలయ్య, బాలాజీ,రవి, ప్రకాష్,సతీష్, రాజు,నరేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తాము చదువుకున్న పాఠశాలకు 10 ఫ్యాన్లు అందజేశారు.

## దసరా పండుగ నిర్వహణలో మినీ మైసూర్ గా పేరొందిన ఇల్లందు



**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఇల్లందు లో దసరా అంటే ఈ రాష్ట్రంలోనే ఎక్కడ జరిగినటువంటి విధంగా జరుపుక ునేటువంటి ఉత్సవాలు మన దసరా ఉత్సవాలు అటువంటి దసరా ఉత్సవాలు గత కొంతకాలంగా కొందరి రాజకీయ నాయకుల స్వార్థం కోసం చేసిన దురాగతాల వల్ల పండుగ చేసుకున్న తృప్తి లేకుండా కొనసాగింది, ఇల్లందులో కొంతకాలంగా దసరా జమ్మి ఉత్సవాలను జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు జరుపుకుంటున్నాం, అక్కడ ఎందుకో మనకి ఉత్సవాలు కొంత సెంటిమెంటల్ గా కూడా ప్రజలకు కొంత ఇబ్బందికరంగా ఉండేటువంటి విషయం అందరికి తెలిసిందే... పండుగ వాతావరణం కనిపించని వయనం దుష్ట రాజకీయాలు దుష్ట ఆలోచనలతో దుర్మార్గపు చర్యలు చేయటం వల్ల గత కొంతకాలం పండగ తృప్తి లేకుండా జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2026 దసరా ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర, ఆధ్వర్యంలో ఉత్సవాలను ప్రజలు ఎంతో ఇష్టంగా ఎన్నో ఏళ్లుగా జరుపుకున్నటువంటి ఫారెస్ట్ గ్రౌండ్ నందే ఈసారి జమ్మిఉత్సవాలనుజరిపించడానికి కృషి చేస్తున్నారు..ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు అలాగే గతంలో ఎంతో ఇష్టంగా ఎంతో ఆనందంగాజరుపుకునేటువంటి జమ్మి ఉత్సవాలను ఫారెస్ట్ గ్రౌండ్ నందు జరిపించడానికి వారికి ప్రజల పట్ల వున్న ప్రేమ అభిమానాకీ ఇది ఒక నిదర్శనం అలాగే ఈ ఉత్సవాలను జరిపించడానికి చాలా సంతోషకరమని దసరా ఉత్సవాలు ఇకమీదట ఎప్పుడు కూడా ఫారెస్ట్ గ్రౌండ్ నందు జరిపించడానికి ప్రయత్నం చేస్తారని తమనుకోరుకుంటున్న ఈ ఫారెస్ట్ గ్రౌండ్ నందు దసరా జమ్మిఉత్సవాలుజరిపించడానికి ఇల్లందు నియోజకవర్గ ప్రజల తరపున మన ఇల్లందు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోరం కనకయ్య,కి మున్సిపల్ చైర్మన్ దొడ్డ డానియల్ కిరణ్ మిత్ర, కి ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దసరా నవరాత్రులకు సరికొత్త వైభవం!

**- 13వ వార్డులో కౌన్సిలర్ దండు సారయ్య, ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో నవరాత్రి ఉత్సవాలు**

**- 9 రోజులు.. 9 ప్రత్యేక అలంకరణలు.. భారీ సెట్టింగులతో భక్తులకు కనువిందు**











**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఇల్లందు: దసరా నవరాత్రి ఉత్సవాలకు ఇల్లందు పట్టణంలోని 13వ వార్డు కొత్త కాలనీ వేదిక కానుంది. స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో ఈసారి దసరా నవరాత్రులను ఇంతకుముందెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు.ఇల్లందు పట్టణంలో ఇప్పటివరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు భిన్నంగా, ప్రజలను ఆకట్టుకునే విధంగా భారీ సెట్టింగులు, ప్రత్యేక అలంకరణలతో నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా తొమ్మిది రోజుల పాటు తొమ్మిది ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేసి ప్రతిరోజూ భక్తులకు కొత్త అనుభూతిని కలిగించేలా ప్రణాళిక రూపొందించారు.ప్రతి రోజు ప్రత్యేకతను చాటే విధంగాఅమ్మవారిఅలంకరణలు, భారీసెట్టింగులు, విద్యుత్ అలంకరణలతో 13వ వార్డు కొత్త కాలనీని పండుగ వాతావరణంలోకితీసుకురానున్నారు. నవరాత్రి ఉత్సవాలు 13వ వార్డుకే కాకుండా ఇల్లందు పట్టణ ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.దసరా నవరాత్రుల సందర్భంగా భక్తులు, మహిళలు, చిన్నారులు, యువత కుటుంబ సమేతంగా తరలివచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌన్సిలర్ దండు సారయ్య తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పండుగసందడినిప్రజలకుఅందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు."తొమ్మిది రోజులు..తొమ్మిదిఅలంక రణలు.. ప్రతి రోజు ఒక కొత్త వైభవం" అనే విధంగా నవరాత్రి ఉత్సవాలనునిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ ప్రజలందరూ 13వ వార్డు కొత్త కాలనీలో నిర్వహించే దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని దండు సారయ్య కోరారు. ఇదే తరుణంలో ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియాలో వంట మాస్టర్ గా పేరుందిన నరసయ్య ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్ల అలంకరణలతో నవదుర్గల అలంకరణ తో బ్రాహ్మణోత్తములతో వేదమంత్రాలు నడుమ భక్తిశ్రద్ధలతో దసరా నవరాత్రుల పూజలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఈ మండపానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

# సింగరేణి కార్మిక గర్జన సభను జయప్రదం చేద్దాం

**- టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్**



**ఇల్లందు, అక్టోబర్ 12 )మనం న్యూస్) :** టీబీజీకేఎస్ ఇల్లందు ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అక్టోబర్ 14న జరుగు కార్మికుల గర్జన సభకు చేతిలో జెండా! దెబ్బకు సంచి!! జాతరల కార్మిక దండు కదిలి రావాలని కదం తొక్కాలని విజ్ఞప్తి చేస్తున్నాం,కార్మికుల హక్కుల పరిరక్షణ సమస్యల పరిష్కారం కోసం కార్మికుల గొంతుకగా నిలుస్తున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం , సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ప్రాథమిక సంఘాలు కార్మికులకు చేస్తున్న అన్యాయ లను ప్రశ్నించడం తోపాటు సింగరేణి సంస్థ లో జరుగుతున్న రాజకీయ జోక్యం వలనజరుగుతున్నపరిణామాలు. సింగరేణిని కార్మికుల హక్కులను పరిరక్షించడానికి కార్మికులకు పెంచేందుకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, హాజరవుతారని తెలిపారు. అలాగే ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని, 36% లాభాల వాటా చెల్లించా లని, కార్మికులకు ఇంటి స్థలం కేటాయించాలని, ఇంటి రుణం 20 లక్షలు ఇవ్వాలని, సింగరేణి కి రావాల్సిన 600 కోట్ల బకాయాలను వెంటనే చెల్లించి సింగరేణి కాపాడాలని, సింగరేణి సంస్థ పరిరక్షణ కార్మికుల హక్కుల సాధన పెండింగ్ సమస్యలు పరిష్కారం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్మిక గర్జన సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సభకు విజయవంతం చేయాలని డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్. కాంతయ్య. ఎండి షాకీర్. ఎల్ రాంబాబు కోరారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ప్రారంభించిన దిండిగల




**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఆధ్వర్యంలో ఉచిత పట్టభద్రుల ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం,త్వరలో జరగనున్న ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ, ఎన్నికల దృష్ట్యా, ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది.అందుకోసం ఇల్లందు పట్టణంలోని సీతారాం టాకీస్ పక్కన గల బిల్డింగ్ కాంప్లెక్స్ లోని బి ఆర్ ఎస్, పార్టీ కార్యాలయంలో సోమవారం నుండి ఉచితంగా ఆన్లైన్ ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.కావున పట్టభద్రులందరూఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరుతున్నామన్నారు.

**ఓటరుగా నమోదుకు అర్హతలు:-** 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లమా పూర్తి చేసి ఉండాలి.వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పరిధిలో నివాసం ఉండాలి.

నమోదు తేదీలు:ప్రారంభం: సెప్టెంబర్ 28 చివరితేదీ: నవంబర్6

**తీసుకురావాల్సిన వివరాలు / పత్రాలు:** 1. పుట్టిన తేదీ2. డిగ్రీ పాసైన సంవత్సరం3. ఆధార్ కార్డ్ నంబర్,4. ఓటర్ కార్డ్ నంబర్5. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో6. డిగ్రీ సర్టిఫికేట్ జిరాక్స్,7. ఫోన్ నంబర్ 8. ఈమెయిల్ ఐడి 9. పూర్తి చిరునామా (ఇంటి నంబర్ తో సహా)

ఈ కార్యక్రమంలో దిండిగాల రాజేందర్ - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,టీబీజీకేఎస్, సెంట్రల్ ఉపాధ్యక్షులు సుదర్శన రంగనాథ్, బి ఆర్ ఎస్, పార్టీ నాయకులు లలిత్ పాసి, మూలగుండ్ల ఉపేందర్ రావు, ఆమీర్, కిషన్ ప్రసాద్ పాసి, తెలంగాణ ఉద్యమకారులు రాంలాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.

# తలాపునే గోదావరి.. తీరని తాగునీటి కష్టాలు

**- కుళాయిల్లో నీళ్లు కరువు.. క్యాన్ల నీళ్లతో జేబుకు చిల్లు!**
**- రోజుకు రూ.40.. నెలకు రూ.1,200 తాగునీటికే ఖర్చు**
**- బురద నీటితో అవస్థలు.. సమస్య పరిష్కారానికి అధికారుల చొరవ ఏదీ?**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 12 (మనం న్యూస్)** ఒకవైపు జీవనదిగా గోదావరి.. మరోవైపు తాగునీటి కోసం ప్రజల అగచాట్లు! నది పక్కనే ఉన్నా తమ ఇళ్లలో తాగునీటి కష్టాలు తీరడం లేదని బూర్గంపాడు మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిల ద్వారా సక్రమంగా నీరు అందక, వచ్చిన కొద్దిపాటి నీరు కూడా బురదతో ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో తాగునీటి అవసరాల కోసం ప్రైవేటుగా విక్రయించే వాటర్ క్యాన్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. పక్కనే గోదావరి ప్రవహిస్తున్నా.. గొంతు తడుపుకోవడానికి డబ్బులు పెట్టి నీరు కొనాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**గోదావరి ఉన్నా.. తాగునీటి కోసం తిప్పలే!**

గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతుండటంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. కొన్ని గ్రామాల్లో కుళాయిలకు నీరు రావడం లేదని, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరా జరిగినా రెండు మూడు బిందెలకు మించి నీరు అందడం లేదని చెబుతున్నారు. ఇంకొన్ని చోట్ల బురద కలిసిన నీరు వస్తుండటంతో వినియోగించలేకపోతున్నామని వాపోతున్నారు. నిత్యావసరాలకు సరిపడా నీరు అందకపోవడంతో ఇతర మార్గాల్లో నీటిని సమకూర్చుకోవాల్సి వస్తోందని పేర్కొంటున్నారు.




**క్యాన్ల నీళ్లకే నెలకు రూ.1,200!**

ఇళ్లలో తాగునీరు సరిపడా అందకపోవడంతో స్థానికంగా విక్రయించే వాటర్ క్యాన్లను కొనుగోలు చేస్తున్నామని ప్రజలు చెబుతున్నారు. ఒక్కో క్యాన్‌కు రూ.20 చొప్పున చెల్లిస్తూ, రోజుకు రెండు క్యాన్లు తీసుకుంటే రూ.40 ఖర్చవుతోందని వివరిస్తున్నారు. ఈ లెక్కన నెలకు సుమారు రూ.1,200 తాగునీటి కోసమే వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ పోషణ, నిత్యావసరాల ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ అదనపు భారం భారంగా మారుతోందని అంటున్నారు. ప్రభుత్వ తాగునీటి సరఫరా సక్రమంగా ఉంటే ఇంత మొత్తం వెచ్చించి నీటిని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదని అభిప్రాయపడుతున్నారు.

**నీటి నాణ్యతపై అనుమానాలు**

కుళాయిల నుంచి బురద నీరు వస్తోందన్న ఫిర్యాదులతోపాటు, ప్రైవేటుగా విక్రయిస్తున్న క్యాన్ల నీటి నాణ్యతపైనా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాన్లలో సరఫరా చేస్తున్న నీటి నాణ్యతను సంబంధిత అధికారులు పరీక్షించాలని కోరుతున్నారు. కొందరు క్యాన్ల నీరు తాగిన తర్వాత మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని చెబుతున్నప్పటికీ, ఆ సమస్యలకు నీరే కారణమని నిర్ధారించే వైద్య ఆధారాలు లేవు. నీటి నమూనాలను పరీక్షించి నాణ్యతపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**సరఫరా వ్యవస్థపై దృష్టి సారించాలి**

గ్రామాల్లో తాగునీటి సమస్యకు గల కారణాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నీటి సరఫరాలో అంతరాయాలు, పైపులైన్లలో లీకేజీలు, తక్కువ ఒత్తిడి వంటి సమస్యలు ఉంటే గుర్తించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బురద నీరు వస్తున్న ప్రాంతాల్లో నీటి నమూనాలను పరీక్షించి, సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.పక్కనే గోదావరి ఉన్నా.. ఇంటి కుళాయిలో తాగునీరు రాక, క్యాన్ల కోసం డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి మారాలని ప్రజలు కోరుతున్నారు. తాగునీటి సమస్యపై అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

# ఆర్ అండ్ బి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**అశ్వాపురం,అక్టోబర్ 12( మనం న్యూస్ ):**మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై మొండికుంట గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంతలకు వారం రోజుల్లో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో జరిగే ఆందోళనలకు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని,ఇదే చివరి హెచ్చరికని మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య అధికారులకు అల్టిమేటం జారీచేశారు. సోమవారం ఆమె మొండ కుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారిపై తాత్కాలికంగా మట్టి పోయడంతో గ్రామస్థులు, ప్రయాణికులు,వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రహదారిపై తక్షణమే నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మించాలని ఆమె ఆర్ అండ్ బి శాఖ అధికారులను డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే ప్రధాన రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గ్రామం మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గుంతల్లో మట్టి పోయడంతో భారీ వాహనాలు, ఇసుక లారీలు రాకపోకలు సాగించే సమయంలో విపరీతంగా దుమ్ము లేస్తోందని, ముఖ్యంగా భారీ వాహనాల వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు దారి సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దుమ్ముతో ప్రజలకు అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయని,రహదారిపై ఎగసిపడుతున్న దుమ్ము కారణంగా స్థానిక ప్రజలు, దుకాణదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, రహదారి పక్కన నివసించే కుటుంబాలు, వ్యాపారాలు నిర్వహించుకునే వారు దుమ్ము సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.తాత్కాలికంగా పంచాయతీ ట్యాంకర్ ను ఉపయోగించి నీళ్లు చల్లించినా తాత్కాలిక ఉపశమనమేనని ,ఇక సమస్య పరిష్కారానికి ఎదురు చూసే ఓపిక పంచాయితీ సర్పంచ్ గా నాకు,మా గ్రామ పంచాయతీ ప్రజలకు లేదని,అధికారులకు వారం రోజులు గడువు ఇస్తున్నామని,ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం



వీడి,రహదారిపై శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకోవడం కాకుండా,నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులకు వారం రోజుల గడువు ఇస్తున్నామని, గడువులోగా పనులు ప్రారంభించకపోతే గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు, తమకు మద్దతుగా నిలిచే ప్రజా సంఘాలతో కలిసి ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే రహదారిని దిగ్బంధిస్తామని, అధిక లోడుతో ప్రయాణించే భారీ వాహనాలు,ఇసుక లారీల రాకపోకలను కూడా అడ్డుకుంటామని తెలిపారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం - బూర్గంపాడు



## మణుగూరు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) పర్యటన

**- రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం**
**- ఉత్పత్తి, నాణ్యత, రవాణాపై అధికారులకు దిశానిర్దేశం**
**- రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యం**

**మణుగూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** సింగరేణి మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణా చేసే లక్ష్యాన్ని సాధించాలని సంస్థ డైరెక్టర్ (కార్యకలాపాలు) ఎల్.వి. సూర్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌తో కలిసి కేఎచ్‌సీహెచ్‌పీ, పీకేఓసీ-2, పీకేఓసీ-4 ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.కేఎచ్‌సీహెచ్‌పీలో బొగ్గు ప్రాసెసింగ్, క్రషర్ల పనితీరును పరిశీలించి, యంత్రాల నిర్వహణ, మరమ్మతులను సకాలంలో చేపట్టాలని సూచించారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు.పీకేఓసీ-2 గనిలో బొగ్గు వెలికితీత పనులను పరిశీలించిన ఆయన, రోజువారీ, నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారీ యంత్రాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, గనిలో నిల్వ ఉన్న నీటిని త్వరగా తొలగించి ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.



## విమలక్కతో మాటా-మంతీకి అభిమానుల ఆసక్తి

**అశ్వాపురం,అక్టోబర్ 12( మనం న్యూస్):**

బహుజన బతుకమ్మ సంబరాలకు మల్లెలమడుగు గ్రామానికి విచ్చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షు రాలు కామ్రేడ్ విమలక్కతో మాటా - మంతీకిఅభిమానులు ఆసక్తి కనబరిచారు. బతుకమ్మ సంబరాలు అనంతరం ఆదివారం రాత్రి విమలక్క మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి నివాసంలో బస చేశారు. ఈ విషయం తెలుసుకున్న విమలక్క అభిమానులు సోమవారం ఉదయాన్నే సర్పంచ్ నివాసానికి చేరుకుని ఆమెను కలుసుకునేందుకు ఆసక్తి చూపారు. విమలక్కతో ఆప్యాయంగా మాటా-మంతీ జరిపేందుకు, ఆమెతో ఫొటోలు దిగేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో సర్పంచ్ నివాసం వద్ద సందడి నెలకొంది. అభిమానులు ఆమెను పలకరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ఇంట ఆతిథ్యం స్వీకరించిన కామ్రేడ్ విమలక్కను మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా తమ ఇంటికి వచ్చిన ఆడబిడ్డకు చీర,సారె అందజేసి తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు.బహుజన బతుకమ్మ వేడుకల నేపథ్యంలో విమలక్క మల్లెలమడుగు గ్రామానికి రావడం, మొండికుంట సర్పంచ్ నివాసంలో బస చేయడంతో స్థానిక అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

మనం



# పినపాక

మణుగూరు - అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## హాస్పిటల్ సమస్యలపై, డాక్టర్ల నియామకం, అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి

### - కాంగ్రెస్ మండల నాయకత్వం, సిపిఐ నాయకులు



**గుండాల,అక్టోబర్ 12(మనం న్యూస్):** గుండాల మండల కేంద్రంలో సిపిఐ,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్యశాల నందు డాక్టర్స్, మందుల కొరత గురుంచి వైద్యశాల ఎదుట నిరవధిక దీక్ష చేసిన విషయం విధితమే,ఇట్టి దీక్షను దానికి సంబందించిన కారణాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యస్ కె ఖదీర్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ తో చరవాణి ద్వారా మాట్లాడి వారి డిమాండ్స్ ని వారం రోజుల్లో తీరుస్తానని మండల ప్రజల ఆరోగ్యం,యోగ, క్షేమమే తనకు ముఖ్యం అని అధికారులను హెచ్చరించిన విషయం మండల ప్రజలకు తెలిసినదే, మాటల్లో కాదు ఆచరణలో చూపుతానని మండలం అధ్యక్షులు ఊకే బుచ్చయ్య ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మణుగూరు క్యాంపు కార్యాలయంలో కలిసి మండల వైద్యాశాలకు సంబందించిన అన్ని సమస్యల గురించి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యస్ కె ఖదీర్ వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి సమక్షంలోనే డియం హెచ్‌వో, కలెక్టర్ తో చరవాణి ద్వారా మాట్లాడి సమస్య ను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య,సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, పడుగొనిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం సంజీవ రావు, మండల నాయకులు ఈసం రాజబాబు, జోగ రమేష్, బొంగు చంద్రశేఖర్, బానోత్ నరేందర్, సిపిఐ నాయకులు గడ్డం శ్రీను,సమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల దెబ్బకు రహదారులు ధ్వంసం

### -- దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి
### -- భూపతిరావుపేట, దుగినేపల్లి క్వారీల వద్ద రహదారులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**పినపాక, అక్టోబర్ 12 (మనం న్యూస్):** ఇసుక క్వారీల నుంచి సాగుతున్న రవాణా కారణంగా దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల కమిటీ డిమాండ్ చేసింది. భారీ వాహనాల రాకపోకలతో రహదారులు దెబ్బతింటుండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరింది.సోమవారం పినపాక మండల పరిధిలోని భూపతిరావుపేట, దుగినేపల్లి ఇసుక క్వారీలను, వాటికి అనుసంధానంగా ఉన్న రహదారులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఇసుక రవాణా ప్రభుత్వ ఆదాయానికి దోహదపడుతున్నప్పటికీ, అదే సమయంలో రహదారులు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం సమంజసం కాదని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు, రైతుల వ్యవసాయ అవసరాలకు రహదారులు ఎంతో కీలకమని తెలిపారు. రోడ్లు దెబ్బతినడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇసుక రవాణా కారణంగా రహదారుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, జెడ్పీటీసీ దాట్ల వాసుబాబు, ముఖ్య నాయకులు పోలిశెట్టి సత్తిబాబు, డాక్టర్ రవివర్మ, కొండేరు రాము, రాయల సత్యనారాయణ, బెడద సురేందర్, బుల్లిబాబు, గుండుం దామోదర్, శ్రీను, సర్వేశ్వరరావు, నర్సింహారావు, నరేష్ రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.



# యువకుడి దారుణ హత్య..

### - మృతిపై బంధువుల ధర్నా.. - ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్న పోలీసు శాఖ..
### - తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు.. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న ఇన్‌చార్జి డీఎస్పీ అరుణ్ కుమార్







**కరకగూడెం, అక్టోబర్ 12(మనం న్యూస్(:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని కలవలనాగారం శివారు ప్రాంతంలో ధారావత్ రవిచంద్ర అనే యువకుడు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. యువకుడి మృతిపై బంధువులు ధర్నా చేపట్టగా, మరోవైపు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో కలవలనాగారం శివారు ప్రాంతంలో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని ధారావత్ రవిచంద్రగా గుర్తించారు. యువకుడి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు విచారణ చేపట్టారు.

**తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు..**

రవిచంద్ర మృతికి సంబంధించి ఆయన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయంలో ఇమ్రాన్ అనే వ్యక్తి రవిచంద్రను వెంట తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని మణుగూరు ఇన్‌చార్జి డీఎస్పీ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, యువకుడి మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

**దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు..**

ఈ ఘటనపై భద్రాచలం డీఎస్పీ, మణుగూరు ఇన్‌చార్జి డీఎస్పీ అరుణ్ కుమార్ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగేశ్వరరావు తదితరులు విచారణలో పాల్గొంటున్నారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, అందుబాటులో ఉన్న ఆధారాలు, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**మృతిపై బంధువుల ధర్నా..**

రవిచంద్ర మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మృతిపై బంధువులు ధర్నా చేపట్టారు. ఘటనకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పోలీసుల దర్యాప్తు కీలకంగా మారింది. విచారణ పూర్తయిన తర్వాతే మృతికి గల కారణాలు, ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## సీఐ వెంకటేశ్వర్లును సన్మానించిన "సత్యమేవ జయతే" ప్రెస్ క్లబ్




**పినపాక,అక్టోబర్ 12( మనం న్యూస్).:** విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో సేవలందిస్తూ కఠిన సేవా పథకాన్ని అందుకున్న ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకటేశ్వరరావుకు పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు.పోలీసు శాఖలో విధి నిర్వహణ అనేది బాధ్యతతో కూడుకున్న సేవ అని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అధికారుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించి కఠిన సేవా పథకాన్ని అందుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ గుర్తింపు ఆయన సేవా నిబద్ధతకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆకాంక్షించారు.ప్రజలకు భద్రత కల్పించడం, శాంతిభద్రతలను కాపాడటం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే పోలీసు అధికారులను గుర్తించి అభినందించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. సేవా రంగంలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించడం ద్వారా మరింత బాధ్యతాయుతమైన సేవలకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావుకు ప్రెస్ క్లబ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ మరిన్ని ఉన్నత గుర్తింపులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నిమ్మలింగారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, గుమాస్ వెంకటేశ్వర్లు, గాడుదల దిలీప్, రియాజ్ తదితరులు పాల్గొని సీఐ వెంకటేశ్వరరావును అభినందించారు.

## కార్మిక గర్జన సభకు భారీగా తరలిరండి

### - ఈ నెల 14న గోదావరిఖనిలో బహిరంగ సభ - టిబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి పిలుపు



**మణుగూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** ఈ నెల 14వ తేదీన గోదావరిఖనిలోని సింగరేణి గ్రౌండ్‌లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన బహిరంగ సభకు మణుగూరు ఏరియాలోని సింగరేణి కార్మికులు, గులాబీ సైనికులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టిబీజీకేఎస్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి పిలుపునిచ్చారు.సభ విజయవంతం కోసం సోమవారం పీవీ కాలనీలోని టిబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, టిబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.

**కార్మిక సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే సభ ప్రధాన ఉద్దేశమని నాగెల్లి తెలిపారు. కార్మికులకు 36 శాతానికి పైగా లాభాల వాటా ప్రకటించి వారి ఖాతాల్లో జమ చేయాలని, కారుణ్య నియామకాల ప్రక్రియను కొనసాగించాలని, జీవో 76 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సింగరేణిని ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడాలని కోరారు.

## అంగన్‌వాడీ నియామకాలలో మాకు న్యాయం చేయాలి.

### - ఎమ్మెల్యే ను వేడుకొన్న స్థలదాతలు



**దుమ్ముగూడెం, అక్టోబర్ 12 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి భూమి ఇచ్చిన తమకు ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని తక్షణమే స్పందించి న్యాయం చేయాలని స్థలదాతలు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కు సోమవారం వినతిపత్రం సమర్పించి వేడుకొన్నారు. గతంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి స్థలం ఇచ్చే సమయంలో అధికారులు నిబంధనల ప్రకారం కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నప్పుడు స్థలదాతల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామని మాట ఇచ్చారని తెలిపారు.అయితే ప్రస్తుతం పోస్టులు మంజూరయ్యాక అధికారులు రకరకాల షరతులు పెడుతూ మాట మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో మొత్తం 12 మంది స్థలదాతలు ఉన్నారని, కలెక్టర్,సిడిపిఓ లతో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఒకవేళ తమకు అన్యాయం జరిగితే అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి నిరసన తెలుపుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సీత లక్ష్మి, కల్లూరి నాగమణి, మీనాక్షి, అరుణ, నాగరత్నం, దీపిక, దివ్య పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ,

### - ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన నారాయణరావుపేట సర్పంచ్



**దుమ్ముగూడెం అక్టోబర్ 12 మనం న్యూస్::** మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు నారాయణపేట నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ పంపిణీ చేశారు. అనంతరం కొమరం ముత్తయ్య,పద్మ దంపతుల నూతన నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు ఈ కార్యక్రమాలలో పంచాయతీ సెక్రటరీ సురేందర్,వార్డు సభ్యులు కొమరం భద్రయ్య, సీతారామయ్య,కుర్సం సీతారామయ్య,రేషన్ డీలర్ గిరిబాబు,మాజీ వార్డు సభ్యులు మడకం వీరభద్రం, కొమరం చిన్నాబీ, కల్లూరి రమేష్, కొమరం రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



**దుమ్ముగూడెం అక్టోబర్ 12 మనం న్యూస్:** మండల పరిధిలోని క్రాంతి విలాస్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఐకెపి కార్యాలయం ఆవరణలో సోమవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల సమైక్య సభ్యులు,వీఓఏలు మండల సమాఖ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. మహిళలంతా ఒకటై జానపద పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతుంటే ప్రాంగణమంతా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు, ఏపిఎం జగదీష్, ఐకెపి కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ రోడ్డెక్కిన షాపులు

**- లక్ష్మీనగరం వ్యాపారస్తులు తీరు మారదా!**
**- రోడ్డు అక్రమణలతో ప్రమాదాలకు అవకాశం**
**- వేగంగా దూసుకు వస్తున్నా ఇసుక లారీలు**
**- గతంలో నోటీసు ఇచ్చిన అధికారులు మళ్లీ పట్టించుకోరేంటి?**



**దుమ్ముగూడెం అక్టోబర్ 12 (మనం న్యూస్ ):** మండల మండల కేంద్రం లక్ష్మీనగరం ప్రధాన సెంటర్లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రజా జీవితంతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తుల తీరు ఇప్పుడు లక్ష్మీనగరంలో తీవ్ర చర్చనీయాంశమైంది. గ్రామపంచాయతీ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరికలు జారీ చేసినా నోటీసులు పంపినా ఆ వ్యాపారస్తులలో ఏమాత్రం చలనం లేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. రోడ్లనే ఆక్రమించి ప్రధాన రహదారి సైడ్ బరమ్స్ మీద ఏకంగా స్థిరమైన రేకుల షెడ్డులు వేసుకుని, తాము అమ్ముకునే సరుకులను రోడ్లు పైనే బార్లు తీరేలా పరిసి, తమ వ్యాపారానికి సంబంధించిన బోర్డులు సైతం రోడ్డుకి కేటాయించిన స్థలంలోనే ఏర్పాటుచేసి వ్యాపారాలు సాగిస్తుండటంతో ప్రయాణికులు, పాదచారులు నరకం చవిచూస్తున్నారు. పేరుకి మండల కేంద్రం అయినా అమ్మకపు వస్తువులను రోడ్లమీద పరిసి వినియోగదారులను ఆకర్షించే తీరు చూస్తే ఇది మండల కేంద్రమా సంత బజారా అని అనుమానం కలగక మానదు. లక్ష్మీనగరంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించినప్పటికీ ఆ డ్రైనేజీని దాటి ముందుకు వచ్చి ప్రధాన రోడ్లను ఆక్రమించి చేపడుతున్న వ్యాపార కార్యకలాపాలు ఘోర ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయి.ఇటు ఇరుకైన రోడ్లు,అటు వాటిపైకి విస్తరించిన దుకాణాల వల్ల రాకపోకలు తీవ్రంగా స్తంభిస్తున్నాయి. దీనికితోడు అదే వేగంతో దూసుకువచ్చే ఇసుక లారీలు,భారీ వాహనాలు ప్రజలను వణికిస్తున్నాయి. ఈ రహదారిపై ఎదురుబదురుగా వాహనాలు వస్తే ఈ రోడ్డు మీద నడిచే ప్రజలు ఎటు తప్పుకుందామన్నా వీలుకాని పరిస్థితి ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని నడిచి వెళ్లేవాళ్లు,చిన్నారులు, వృద్ధులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

**నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులా?**

గతంలో గ్రామపంచాయతీ అధికారులు ఈ ఆక్రమణలపై స్పందించి నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆ తర్వాత ఆ అడుగులు ముందుకు పడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.అధికారులు కేవలం నోటీసులకే పరిమితమై,ఆచరణలో చర్యలు తీసుకోకపోవడంతోనే అక్రమార్కుల అడుగులకు మడుగులొత్తినట్లవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి గ్రామ పంచాయతీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి రోడ్లను ఆక్రమించిన షాపులపై ఉక్కుపాదం మోపాలని స్థిరంగా నిర్మించుకున్న రేకుల షెడ్లను బోర్డులను వ్యాపార ప్రకటన హోర్డింగులను స్వాస్వ తంగా తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై మండల పంచాయతీ అధికారి వీరారెడ్డిని వివరణ కోరగా రోడ్డుపై ఆక్రమణకు పాల్పడ్డ వ్యాపారస్తులకు నోటీసులు అందించి ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరిని వివరణ కోరగా రోడ్డు ఆక్రమణకు పాల్పడ్డ వ్యాపారస్తులను హెచ్చరించి ఆక్రమణలకు తొలగించమని చెబుతామని, వినని పక్షంలో నోటీసులు అందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంగన్వాడి నియామకాలలో అవకాశం కల్పించాలి

### - జిల్లా కలెక్టర్‌ని కలిసిన స్థల దాతలు



**దుమ్ముగూడెం అక్టోబర్ 12 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెం మండలంలో అంగన్వాడి భవనాలు నిర్మాణ సమయంలో విలువైన భూములను త్యాగం చేసిన కుటుంబాలకు అంగన్వాడి నియామకాలలో అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు స్థల దాతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే ని కలిసిన స్థలదాతలు ఎమ్మెల్యే వద్ద తమ గోడు వెళ్లబుచ్చుకోగా వారి ఆవేదన అర్థం చేసుకున్న ఎమ్మెల్యే కలెక్టర్ కి సిఫార్సు చేస్తూ లేఖను వారికిచ్చి కలెక్టర్ ని కలవమని తెలపడంతో స్థల దాతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన సుమారు 27 మంది దాతలు తమ విలువైన స్థలాలను భవన నిర్మాణాల కోసం త్యాగం చేశారని ఆనాడు భవిష్యత్తులో అంగన్వాడి పోస్టులకు నియామకాలు జరిగితే స్థల దాతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారులు తెలిపి ఉన్నారని కానీ ఇప్పుడు నియామకాలలో స్థలదాతలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థల దాతల ఆవేదనని విన్న కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వారికి తెలుపుతూ గ్రామాలలో వీలుంటే గ్రామస్తులను సమన్వయ పరిచి దరఖాస్తు చేసుకున్న వారిని దర్శకాస్తులను వెనక్కి తీసుకునేలా చేస్తే స్థలదాతలకు ఉద్యోగం ఇవ్వడానికి మార్గం సుగమం అవుతుందని వారికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీత లక్ష్మి కల్లూరి నాగమణి, మీనాక్షి, అరుణ, నాగరత్నం, దీపిక, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల లొంగుబాటు



**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజపూర్ జిల్లాలో రూ. 35 లక్షల రివార్డు కలిగిన ఆరుగురు మావోయిస్ట్ లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఒడిషా కేడర్ కు చెందిన నలుగురు, దక్షిణ బస్తర్ కు చెందిన ఇద్దరు మావోయిస్ట్ లు ఉన్నారు. పిపిసిఎం లు రూ. 8 లక్షల రివార్డు కలిగిన రాణిసోది, పొడియం పాండు, సుక్కు కుడియం, గణేష్ ఉయిక, కోశా మాడ్వి, మడకం దేవే లు ఉన్నారు.

## పంట పొలాల పక్కన ఇసుక లారీల రాకపోకలు..

**- దుమ్ముతో పత్తి పంటకు నష్టం!**
**- గిరిజన రైతులకు అండగా బీఆర్ఎస్ ధర్నా**
**- నీళ్లు చల్లిన తర్వాతే లారీలను నడపాలని డిమాండ్**



**మణుగూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** మణుగూరు మండల పరిధిలోని ఇసుక ర్యాంపుల నుంచి అధిక లోడుతో ఇసుక లారీలను నడుపుతూ, పంట పొలాల పక్క నుంచి విచ్చలవిడిగా రాకపోకలు సాగించడం వల్ల గిరిజన పేద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక లారీల రాకపోకల సమయంలో రహదారులపై పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి లేచి పత్తి పంటపై పడటంతో పంట దెబ్బతింటోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు.మండలంలోని ఇసుక ర్యాంపుల నిర్వహణ, లారీల రాకపోకల తీరుపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుమారు వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఇసుక ర్యాంపుల నిర్వాహకులకు కూడా తెలియజేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు గిరిజన పేద రైతులకు అండగా నిలిచేందుకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

**పత్తి పంటకు దుమ్ము.. రైతుల్లో ఆందోళన**

ఈ క్రమంలో సోమవారం కమలాపురం అనంతరం ర్యాంపు నుంచి వస్తున్న ఇసుక లారీలు కట్టుమల్లారం, గన్నబోయిన గుంపు ప్రాంతాల్లో గిరిజన రైతులు సాగు చేస్తున్న పత్తి పంటల పక్క నుంచి వెళ్తున్నాయని రైతులు తెలిపారు. లారీలు వెళ్లే సమయంలో రహదారిపై దుమ్ము, ధూళి పెద్ద ఎత్తున లేచి పత్తి పంటపై పడుతోందని, దీంతో పంటకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## గురివింద చందంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మాటలు

**- రేగా కాంతారావు వ్యాఖ్యలపై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్ ఫైర్**

**మణుగూరు, అక్టోబర్ 12(మనం న్యూస్):** పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విమర్శలు గురివింద తన కింద నలుపు ఎరుగనట్లుగా ఉన్నాయని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్ విమర్శించారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన రేగా కాంతారావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో ఆయన, ఆయన అనుచరులపై ఇసుక, భూ దందాలకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐ సాంకేతికతతో ఫొటోలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రోడ్ల అభివృద్ధిపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తన హయాంలో ఎన్ని రోడ్లు నిర్మించారో చెప్పాలని ప్రశ్నించారు.ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోట్లాది రూపాయల నిధుల మంజూరుకు కృషి చేస్తూ, నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు కూడా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు దుష్ప్రచారాలకు దిగుతున్నారని, మంత్రులను విమర్శించే ముందు తమ గత పనులను గుర్తు చేసుకోవాలని కురం రవి ముదిరాజ్ హితవు పలికారు.ఈ సమావేశంలో శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, చింతల కృష్ణ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు పోడుతూరి రవి, ఎస్కే అబ్దుల్లా, బత్తుల శ్రీను, చప్పిడి సుబ్రహ్మణ్యం, పోడుతూరి నానాజీ, దేశబోయిన లవకుమార్, గనిబోయిన నాగేశ్వరరావు, బిన్ని, ఏలియా, పోడుతూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలి

**ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి**
**- పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి**
**- కొమరారం పిహెచ్‌సిలో సమమస్యలు పరిష్కరించాలి**
**పి వై ఎల్, రాష్ట్ర నాయకులు మోతిలాల్**
**- పివైఎల్ ఆధ్వర్యంలో ఆందోళన**






**ఇల్లందు, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్టం లో వైద్య రంగం లో ఖాళీ గా ఉన్న డాక్టర్, నర్స్, ఏఎన్ఎం, ల్యాబ్ అసిస్టెంట్, పార్మాసిస్ట్ ఉద్యోగాలు వేలాదిగా ఖాళీ గా ఉన్నాయి అని, ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించిన కాంట్రాక్టు పద్ధతి లో పని చేస్తున్నారని, దీని ద్వారా పేదలకు, రోగుల కు సరైన నాణ్యమైన, మెరుగైన వైద్యం అందడం లేదని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్, రాష్ట్ర నాయకులు మోతిలాల్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగం గా సోమవారం ఇల్లందు మండలం కొమరారం పీహెచ్సీ, ని సందర్శించారు. పి వై ఎల్, జిల్లా నాయకులు జోగా క్రిష్ణ, అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మోతిలాల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి, ప్రభుత్వం వైద్యరంగం మీద ద్రుష్టి పెట్టడం లేదని, మందుల కొరత తీవ్రంగా ఉన్నది అని,కొమరారం లో ఒక డాక్టర్ ఉండటం వలన ప్రజలు, రోగులు తీవ్రంగా ఇబ్బంది లు పడుతున్నారని,రోగులకు సరైన వైద్యం అందించటం లో ప్రభుత్వం విఫలం అయిందని, టైపాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విషజ్వరల కు రక్త పరీక్ష లు చేసిన వెంటనే రిపోర్ట్ ఇవ్వడం లేదని, రిపోర్ట్ కొసం రోజుల తరబడి ఎదురు చూడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగట్లో అన్నీ ఉన్నాయి కానీ అల్లుడి నోట్లో శని ఉన్నచందంగా ప్రభుత్వ వ్యవహరిస్తుందని నిందించారు ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేస్తానని ప్రగల్బాలు పలకడమే తప్ప వైద్యశాలలో సరైన వసతులు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో కొత్త కొత్త బిల్డింగులు కట్టడం దానిపై వచ్చే ఆదాయాన్ని పోగు చేసుకోవడానికి తప్ప ప్రజలకు ఉపయోగపడేది లేదని ఆక్రోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొమరారం పి.హెచ్.సి, లొ డాక్టర్ ని పూర్తి స్థాయి లొ నియమించాలని, లేకుంటే పి వై ఎల్, ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఏఐకేఎంఎస్, ఇల్లందు మండల కార్యదర్శి మూడు మాలు,బోయితండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు,న్యూడెమోక్రసీ పోచారం కార్యదర్శి తుడుం శ్రీను,, మాజీ వార్డ్ సభ్యుడు కుంజా పాపయ్య, ఏఐకేఎంఎస్, కొమరారం కార్యదర్శి కుంజా పి వై ఎల్. మండల నాయకులు జరప్ల రమేష్, జాటోత్ నవీన్,బానోత్ మాలు, అనిల్,మానల ఉపేందర్ మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం గిడ్డంగిని నిర్మించాలి

**ప్రజావాణిలో సర్పంచ్ వినతిపత్రం సమర్పణ**

**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** మండలంలోని పెద్దమిడిసిలేరు గ్రామంలో రైతుల అవసరాల నిమిత్తం దాన్యం గిడ్డింగిని నిర్మించాలని పెద్దమిడిసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి లు విజ్ఞప్తి చేసారు. సోమవారం మండల పరిషత్ కార్యక్రమంలో జరిగిన ప్రజావాణిలో ఎంపిడివో కనపర్తి ఈదయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందచేసారు. గ్రామ పంచాయతీ పరిధిలోని అనేక గిరిజన గ్రామాలలోని వేలాది ఎకరాలలో రైతులు వరి పంటను సాగుచేస్తున్న విషయాన్ని గుర్తుచేసారు. గత 15 ఏళ్లుగా గ్రామంలో సెర్ప్ మహిళా సంఘాలు దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సుమారు 3 వేల క్వింటాల్లకు పైగా దాన్యం సేకరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. పెద్దమొత్తంలో దాన్యం కొనుగోలు చేస్తున్నారని, భద్రపరిచేందుకు గిడ్డంగి లేకపోవడంతో దాన్యం ఆరుబయటే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉండటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమంను



దృష్టిలో ఉంచుకుని దాన్యం నిల్వచేసుకునేందుకు గిడ్డంగి నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అదికారి పరిటాల వెంకటరమణ, మండల పంచాయతీ అదికారి సూర్యనారాయణ మూర్తి, పశువైద్యురాలు డాక్టర్ సుధారాణి, సెర్ఫ్ ఏపిఎం లక్ష్మిదుర్గ పాల్గొన్నారు.

## కోతులు నివారణకి నిధులు మంజూరు చేయండి

**- ఎంపీడీవో వివేక్ రామ్ కి విజ్ఞప్తి**

**దుమ్ముగూడెం అక్టోబర్ 12 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో కోతులను నివారించడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ కి లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం. రాజమ్మ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. విపరీతమైన కోతుల బెడదతో వ్యాపార దుకాణాలలో సరుకులను , నివాస గృహాలలో తినుబండరాలను ఆహారాన్ని, వస్తువులను నాశనం చేస్తున్నాయని, గ్రామం సమీపంలో ఉన్న పంటలను ధ్వంసం చేస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు స్థానికంగా ప్రజలను కూడా గాయపరుస్తున్నాయని దీంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడిందని వీటి నివారణకు చర్యలు చేపడతామంటే లక్ష్మీ నగరం గ్రామపంచాయతీలో నిధులు కొరతతో ఏ చర్యలు తీసుకోలేని



పరిస్థితిలో ఉన్నామని మండల పరిషత్ నుండైనా తగినన్ని నిధులు కేటాయించి కోతుల నివారణకు సహకరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్ బేగ్ , జి రామ్మోహన్ రెడ్డి ఎండి బెగ్, అంజిరెడ్డి ఎస్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళి

- 21 నుంచి సంస్మరణ కార్యక్రమాలు
- విద్యార్థులకు వ్యాసరచన, యువతకు ఫొటోగ్రఫీ పోటీలు
- అక్టోబర్ 24లోపు ఎంట్రీలు సమర్పించాలి: ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 12 (మనం న్యూస్):** విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వెల్లడించారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తుచేయడంతో పాటు పోలీసు సేవలు, బాధ్యతలపై అవగాహన పెంపొందించేలా పలు కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

**వివిధ కార్యక్రమాల నిర్వహణ** : సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అమరవీరుల కుటుంబాలను పరామర్శించడంతో పాటు పోలీసు కళాబృందం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రధాన కూడళ్లలో సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేసి, పోలీసుల విధులు, ప్రజల భద్రతలో వారి పాత్ర, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రజలకు వివరించనున్నారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు:**
విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పోలీసుల--పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల బాధ్యత, వాటికి విద్యార్థులు దూరంగా ఉండాల్సిన అంశాలపై పోటీలు ఉంటాయి. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో వ్యక్తిగత బాధ్యత అనే అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.

**పోలీసు అధికారులకూ పోటీలు** : కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి అధికారులకు ప్రజాస్వామ్యంలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, పోలీసుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల వినియోగం అనే అంశాలను కేటాయించారు. ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసుల కృషి, పోలీసు వ్యవస్థను బలోపేతం చేసే మార్గాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు.

**షార్ట్ ఫిలిమ్స్, ఫొటోగ్రఫీ పోటీలు :**
విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. పోలీసు సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, సమాజ భాగస్వామ్యంతో పోలీసింగ్, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు వంటి అంశాలపై ఫొటోలు, వీడియోలు రూపొందించవచ్చు. షార్ట్ ఫిలిమ్ మూడు నిమిషాలకు మించకూడదు. ఉత్తమ ఎంట్రీలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.

**24లోపు సమర్పించాలి :**
పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ ఫొటోలు, వీడియోలను ఈ నెల 24వ తేదీలోపు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పై అంతస్తులోని ఐటీ కోర్ విభాగం సీఐ రాముకు అందజేయాలని ఎస్పీ సూచించారు. పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం వారు చేసిన ప్రాణత్యాగాలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.



# యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : కొత్వాల

- వరుణ్ స్కేటింగ్ & కరాటే అకాడమీని ప్రారంభం

**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** నేటి యువత క్రీడారంగంలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని 45వ డివిజన్ లోని ముజిందర్ ఎస్టేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వరుణ్ స్కేటింగ్ అండ్ కరాటే అకాడమీని సోమవారం కొత్వాల ప్రారంభించారు. అకాడమీ డైరెక్టర్ ఏడుకొండలు యాదవ్ ని ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. చిన్నారులు, యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడములో కరాటే, స్కేటింగ్ వంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ తడకమల్ల ప్రణీత్, కార్పొరేటర్లు డాక్టర్ బి.ఎస్ రావు, కొత్వాల విమలాదేవి, బానోత్ బాలునాయక్, దంతెబోయిన నరేష్, సీరపు సుగుణ, ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్కేటింగ్ కోచ్ కె. సురేష్, ప్రముఖ వైద్యులు సునీల్, కిరణ్,ముజిందర్ ఎస్టేట్ యజమాని దీపక్, కరాటే మాస్టర్ డి. వాసు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు పురస్కారం రావడం పట్ల హర్షం

- పారదర్శక పాలనకు గుర్తింపు.. కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవ రాజు

**కొత్తగూడెం, టౌన్ అక్టోబర్ 12 (మనం న్యూస్) :** సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్‌కు సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవ రాజు అభినందనలు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ కార్యకలాపాల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం లభించడం జిల్లాకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కలెక్టర్ అంకిత్ ఈ అవార్డును స్వీకరించడం పట్ల సంజీవ రాజు హర్షం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో జిల్లా యంత్రాంగం చూపిన చొరవకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం అత్యంత కీలకమైనదని, ప్రభుత్వ శాఖలు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించేందుకు ఈ చట్టం ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పాలనలో పారదర్శకతను పెంపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమర్థవంతంగా పనిచేసే అధికారుల వల్లే



సామాన్య ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు మెరుగువడతాయని పొన్నెకంటి సంజీవ రాజు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడం, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సమాచారాన్ని అందించడం వంటి అంశాల్లో అధికారుల బాధ్యత కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని ఆచరణలో చూపిస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ అంకిత్‌కు రాష్ట్రస్థాయి అవార్డు లభించడం ఇతర ప్రభుత్వ అధికారులకు కూడా స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు. ఈ పురస్కారం భవిష్యత్తులోనూ జిల్లాలో పారదర్శక పాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రోత్సాహాన్నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం లక్ష్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వ శాఖలు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించినప్పుడే పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పొన్నెకంటి సంజీవ రాజు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ అంకిత్‌కు మరోసారి అభినందనలు తెలియజేశారు.

# జనసేన కార్యాలయంలో ముద్దపప్పు బతుకమ్మ సంబరాలు

బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు..
చిన్నారులకు, మహిళలకు ప్రసాదాల పంపిణీ



**చుంచుపల్లి, అక్టోబర్ 12 (మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో ఘనంగా కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ వెనుక భాగంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయ ప్రాంగణంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఆడపడుచులు, అమ్మలు, అక్కచెల్లెళ్లు పెద్ద సంఖ్యలో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకుని వేడుకల ప్రాంగణానికి చేరుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలకు విచ్చేసిన మహిళలందరికీ నిర్వాహకులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలో భాగంగా మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా గడిపారు. వేడుకలకు వచ్చిన మహిళలు, చిన్నారుల కోసం ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా ప్రసాదాలను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. పండుగకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రసాదాలు అందజేస్తూ ఆత్మీయతను చాటుకున్నారు. మహిళలందరూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవడం, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. జనసేన కార్యా లయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు స్థానిక మహిళల్లో ఉత్సాహాన్ని నింపుతూ, పండుగ సందడిని తీసు కొచ్చాయి.



# మద్యం మత్తులో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**పాల్వంచ, అక్టోబర్ 12(మనం న్యూస్):** పట్టణ పరిధి జగ్గుతండాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. మద్యం మత్తులో క్షణికావేశంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గుతండాకు చెందిన అజ్మీరా శంకర్ (54) కొంతకాలంగా మద్యానికి బానిసై ప్రతిరోజూ తాగుతూ ఉండేవాడు. సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో మద్యం కోసం డబ్బులు తీసుకొని భర్త శంకర్ బయటకు వెళ్లాడు. ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అజ్మీరా లక్ష్మి, కూతురు భూక్య పద్మ లు చుట్టుపక్కల వెతికారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో తండా శివారులోని రోడ్డు పక్కన ఉన్న రావి చెట్టుకు శంకర్ తాను ధరించిన చొక్కాతో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేయడంతో.. స్థానికులు జాటోత్ లాలు, గుగులోతు రాము, కేలోత్ హార్సింగ్ తదితరులు అక్కడికి చేరుకుని చెట్టు ఎక్కి ఉరిని విప్పి కిందకు దించారు. అప్పటికే శంకర్ మృతి చెందినట్లు గుర్తించారు. మద్యం తాగొద్దని మందలించినందుకు క్షణికావేశంలో మద్యం మత్తులో ఉరివేసుకొని చనిపోయాడని, ఈ మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని భార్య లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సాగునీటి తడులు అందించాలి.....

**– కలెక్టర్ దివాకర టిఎస్**
**చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలి**
**యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి...**
**పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి**
**ఎల్నినో నేపథ్యంలో ప్రస్తుత పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** వర్షాకాలంలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రణాళికాబద్ధంగా సాగునీటి తడులు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్, ఉద్యానవన, మిషన్ భగీరథ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ౼ జిల్లాలోని ప్రతి మండలంలో పంటల ప్రస్తుత పరిస్థితి, ఎండి పోయే దశలో ఉన్న పంటలు, సాగునీటి అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. మండలాల వారీగా ఎన్ని తడుల నీరు అవసరమవుతుందో స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గోదావరి జలాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఇతర ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించే అవకాశాలను, ప్రధాన చెరువుల్లో నీటి లభ్యతను, భూగర్భ జలాల పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు వద్ద నీటి లభ్యతపై కలెక్టర్ సంబంధిత చీఫ్ ఇంజినీర్కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. రానున్న 15 నుంచి 20 రోజుల వరకు నీటి లభ్యత, ప్రవాహాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని, పంటలకు అవసరమైన మేరకు తడులు అందించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సాగునీటి అవసరాలు తీర్చడంతోపాటు తాగునీటి అవసరాలకు కూడా తగిన నీటి నిల్వలు ఉండేలా సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సాగునీటి విడుదల సక్రమంగా జరిగేలా ప్రతి రెగ్యులేటర్ పాయింట్ వద్ద ఒక రెవెన్యూ అధికారి, ఒక పోలీసు అధికారిని నియమించి పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాలువల పరిధిలోని ప్రతి విభాగంలో సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ నీటి ప్రవాహం సజావుగా సాగేలా చూడాలన్నారు. నీటి పంపిణీలో ఎలాంటి అంతరాయాలు లేకుండా, చివరి ఆయకట్టు రైతులకు సైతం తగిన నీరు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పాలేరు జలాశయం నుంచి కూసుమంచి, నేలకొండపల్లి మండలాల ప్రధాన కాలువ లతో పాటు ఇతర కాలువల పరిధిలో పంటలకు రెండు తడుల నీటిని అందించే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమయ్యే నీటి పరిమాణం, అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగునీటి సరఫరా సాధ్యాసాధ్యాలపై ఇరిగేషన్ అధికారులు సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. నాగార్జునసాగర్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకొని పాలేరు జలాశయాన్ని నింపే అవకాశాలను కూడా పరిశీలించాలని తెలిపారు. పంటలకు సాగునీరు అందించడంతోపాటు వచ్చే వేసవి వరకు తాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

**– యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి**

రానున్న యాసంగి సీజన్లో ప్రాజెక్టులు, భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికపై ముందుగానే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యత తీవ్రంగా పరిమితమయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి వంటి అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని, పప్పుధాన్యాలు, ఆరు తడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. యాసంగిలో సాగునీటి లభ్యతతో పాటు భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయ విద్యుత్ సరఫరాపై కూడా ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు ముందు గానే వాస్తవ పరిస్థితులను వివరించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటలు సాగు చేసి రైతులు నష్టపోకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాల పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పరిశీలించి, సాధ్యమైన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంటలను కాపాడేందుకు చివరి వరకు రైతులకు ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుక్మా జిల్లాలో మావోయిస్ట్ డంప్ స్వాధీనం



**చర్ల, అక్టోబర్ 12 (మనం న్యూస్) :** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్ట్ డంప్ ను స్వాధీనపరచుకున్నారు. కిష్టారం పోలీస్ స్టేషన్ పరిదిలోని పాలచల్మ గ్రామ సమీపంలోని అడవులలో బస్తర్ ఫైటర్స్, జిల్లా పోలీసులు, డిఆర్జి బలగాలు డంప్ ను గుర్తించారు. జిల్లా ఎస్పి మయాంక్ గుర్జర్, అదనపు ఎస్పి రోహిత్ షా మార్గదర్శకత్వంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. రెండు 303 రైఫిల్స్, ఒక సింగిల్ షాట్ గన్, నాలుగు బిజిఎల్ లాంచర్లు, మూడు 12 బోర్ రైఫిల్, రెండు బర్మర్లు, ఒక దేశీయ తయారీ ఫిస్టల్, 26 లైవ్ రౌండ్లతో కూడిన ఇన్సాస్ మ్యాగజైన్, 20, 12 బోర్ రైఫిల్ రౌండ్స్, రెండు బిజిఎల్ షెల్స్, 11 వైర్ లెస్ సెట్స్, 208 డిటోనేటర్లు, రెండు 303 రైఫిల్ కాట్రిడ్జ్ లు, రెండు ఇన్ సాస్ కాట్రిడ్జ్ లు, మూడు ఏకే 47 కాట్రిడ్జ్ లతో పాటు ఇతర మావోయిస్ట్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీవారి ఆలయంతోపాటు కల్యాణ మండపాన్నీ అభివృద్ధి చేయాలి

**టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు విజ్ఞప్తి**



**ఖమ్మం, అక్టోబరు 12(మనం న్యూస్):** ఖమ్మం జిల్లాకు విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానాల పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అభినందనలు తెలియజేసి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంతోపాటు, నగరంలోని పాత టీటీడీ కల్యాణ మండపం అభివృద్ధిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఛైర్మన్కు అందజేశారు. కల్యాణ మండపం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నందున దాని అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కల్యాణ మండపానికి అవసరమైన నిధులు కేటాయించి, భవనాన్ని ఆధునిక వసతులతో పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వివాహాలు, ఇతర శుభకార్యాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు స్థానిక ప్రజలకు ఈ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భవనాన్ని ఆధునికీకరించి, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు టీటీడీ ఆస్తి సద్వినియోగమవుతుందని వివరించారు. కల్యాణ మండపానికి సంబంధించిన భూమిలో కొంతభాగాన్ని ఆక్రమించి కొందరు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. సంబంధిత భూములకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్ , జిల్లా ఉపాధ్యక్షులు వీరెల్లి రాజేష్ , భద్రం ,అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మోర్చా అధ్యక్షులు ఆర్ వి ఎస్ యాదవ్ ,మంద సరస్వతి ,శాసనాల సాయిరాం, కొనతం లక్ష్మీనారాయణ ,శ్రీరామనేని మనీ, మారుతి వీరభద్ర ప్రసాద్ లక్ష్మీరెడ్డి గాడిలా నరేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ డి.వేణుగోపాల్**
**– ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**
**– ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వొద్దు**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మనంప్రతినిధి):** వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మావతి, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, హౌసింగ్ పిడి సవేరాంతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.

**ప్రజావాణి దరఖాస్తులలో ముఖ్యమైనవి.....**

అశ్వాపురం మండలం నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి నిధులు దుర్వినియోగం చేసినందుకు అతనిని తొలగించి చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం కోసం, గుండాల మండలం కొడవ దంచ గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను నివారించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసేందుకు, మణుగూరు మండలం అజయ్ నగర్ గ్రామానికి చెందిన చిట్టిమల్ల శిరీష అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి రెసిడెన్షియల్ సర్టిఫికెట్ సమర్పించనందున విచారణ జరిపి న్యాయం చేయాలని, మణుగూరు మండలం రామానుజవరం గ్రామపంచాయతీ మల్లేపల్లి గ్రామానికి చెందిన తడికల ఆకాంక్ష అంగనవాడి టీచర్ ఉద్యోగానికి మెరిట్ ఉన్నప్పటికీ ఇంటర్వ్యూలో సెలెక్ట్ చేయలేదని తగిన న్యాయం కోసం దరఖాస్తుల సమర్పించారని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి

**కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చు**

**ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కుష్ఠువ్యాధికి ఉచిత చికిత్స**

**22 నుండి నవంబర్ 4 వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు**



**ఖమ్మం, అక్టోబర్ 12(మనం న్యూస్):** కుష్ఠువ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి, సకాలంలో చికిత్స తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కుష్ఠు వ్యాధి నిర్మూలనపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని ముందస్తుగా గుర్తించి, చికిత్స అందించేందుకు ఈ నెల 22 నుండి నవంబర్ 4 వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి, ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పిస్తారని, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షల నిమిత్తం సంబంధిత వైద్యాధికారులకు సూచిస్తారని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందించబడుతుందని తెలిపారు. కుష్ఠువ్యాధి మైకోబ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఇది ప్రధానంగా చర్మం, నరాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు బయటపడటానికి సగటున మూడు సంవత్సరాల వరకు సమయం పట్టవచ్చని పేర్కొన్నారు. చర్మంపై సహజ చర్మరంగు కంటే తక్కువ రంగులో లేదా ఎరుపు, రాగి రంగులో మచ్చలు కనిపించడం, ఆయా మచ్చల వద్ద స్పర్శజ్ఞానం తగ్గడం లేదా లేకపోవడం కుష్ఠువ్యాధి ముఖ్య లక్షణాలని తెలిపారు. శరీరంలోని ఏ భాగంలోనైనా ఇటువంటి మచ్చలు కనిపించవచ్చని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుష్ఠువ్యాధి ఎవరికైనా రావచ్చని, దీనికి వయస్సు, లింగభేదం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది వంశపారంపర్య వ్యాధి కాదని, శాపం లేదా పాపం వల్ల వచ్చే వ్యాధి కాదని స్పష్టం చేశారు. కుష్ఠువ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారిని గౌరవంగా చూడాలని కోరారు.

కుష్ఠువ్యాధికి ఎండిటీ (బహుళ ఔషధ చికిత్స) ద్వారా సాధారణంగా 6 నుంచి 12 నెలల్లో పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి స్థాయి చికిత్స తీసుకుంటే అంగ వైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో వైద్యుల సలహా మేరకు శస్త్ర చికిత్స ద్వారా అంగవైకల్య సంబంధిత సమస్యలను సరిచేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. కుష్ఠువ్యాధికి సంబంధించిన చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు కనిపించినప్పుడు సమీప ఆరోగ్య కార్యకర్తను లేదా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. కుష్ఠువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో చికిత్స అందేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. కుష్ఠువ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ కు రూ.5 వేల కోట్లు కేటాయించాలి

**– మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలి**

**– ఖమ్మం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**– వైభవంగా జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ప్రమాణ స్వీకారం**





**ఖమ్మం, అక్టోబర్ 12(మనం బ్యూరో):** తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ కు బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని రాజ్యసభ ఎంపీ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో ఈ నిధులు కేటాయిస్తే మున్నూరు కాపు యువత, మహిళ, నిరుపేద రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. సోమవారం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ భవనంలో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపు సంఘంలో తాను మొదటి నుండి ఎన్నికలకు దూరమని.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా మన ఐక్యతను నిరూపించు కోవాలనే ఆలోచనతో పనిచేస్తానని అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల్లోని మున్నూరు కాపు సంఘం నాయకుల సమక్షంలో పార్టీలకు అతీతంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్నూరు కాపు కులంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీసీలలో మున్నూరు కాపుల జనాభా అత్యధికమని గతంలో వి హనుమంతరావు, డి. శ్రీనివాస్, కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య లాంటివారు సీఎం పదవి పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా చివరి నిమిషంలో చేజారిందని అన్నారు. మున్నూరు కాపులు అన్ని పార్టీలలో ఉండాలని కానీ సరైన సమయంలో ఐక్యత చూపాలని అన్నారు. ఇప్పటివరకు తాను మనం కులానికి చాలా తక్కువగా చేశామని ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు. మొదట ఇంట గెలిచి రచ్చ గెలవాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మనం ఎదిగే క్రమంలో స్థానికంగా ఉన్న కులంలో మంచి పేరు సంపాదించి సేవ చేయాలన్నారు. 56% ఉన్న బీసీలను కలుపుకొని వెళ్ళినప్పుడు రాజ్యాధికారం దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా రాష్ట్ర మంత్రివర్గంలో మొదటిసారి మున్నూరు కాపులకు స్థానం దక్కకపోవడం బాధాకరమన్నారు. ఖమ్మంలో మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ అభివృద్ధికి, సంఘం మాజీ అధ్యక్షులు మేకల సంగయ్య విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. హైదరాబాదులో వివిధ గ్రూప్ లు, సంఘాలుగా ఉన్న సంఘాన్ని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించడంతో ప్రభుత్వం కోట్లది రూపాయల ఐదు ఎకరాల భూమి ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు రూ. 150 కోట్ల నిధులతో భవన నిర్మాణానికి పునాదులు పడ్డాయి అన్నారు. ముఖ్యంగా జనాభాలో సగం బాగా ఉన్న మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని రాజకీయాలలో రాణించాలన్నారు. యువత వ్యాపారంలో రాణిస్తూ ఐక్యంగా ఉంటూ కుల సేవ చేయాలన్నారు యువత తలుచుకుంటే సాధించలేనిది లేదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న రంగాల వైపు ముందుకు పోవాలన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేంద్రం, నాయకులు మదూరి పూర్ణ, మెంతుల శ్రీశైలం, తోట రామారావు, తోట రమేష్, పగడాల మంజుల, తోట సుజలా రాణి, హారిక నాయుడు, పారా ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్, మిర్యాల రామకృష్ణ, లక్కినేని రఘు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ, కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినోను సమష్టిగా ఎదుర్కోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సీజన్లో వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో రైతులను కలిసి పప్పుధాన్యాలు, పెసలు, కందులు, మిరప తదితర పంటల సాగుపై అవగాహన కల్పించారని తెలిపారు. ఈసారి కూడా రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా రైతులకు తగిన సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు రెండు మీటర్ల మేర తగ్గిన నేపథ్యంలో తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లోని పాత తాగునీటి పథకాలు, బోరుబావులు, ఇతర నీటి వనరులను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలను అంచనా వేసి, అందుబాటులో ఉన్న నీటి వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీబీ –జి రామ్ జి పథకం కింద ప్రతి గ్రామంలో కనీసం 20కి పైగా పనులను గుర్తించి పనుల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఫామ్ పాండ్స్ నిర్మాణం వంటి పనులను చేపట్టాలని, వాటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు అనుకూల పరిస్థితుల్లో చేపల పెంపకం వంటి అనుబంధ ఉపాధి అవకాశాలను కూడా వినియోగించుకోవచ్చని అన్నారు . పశువులకు తాగునీరు, మేత కొరత ఏర్పడకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత రబీ సీజన్తో పోలిస్తే ఈసారి వరి సాగు విస్తీర్ణాన్ని సుమారు 50 వేల ఎకరాల మేర తగ్గించినట్లు కలెక్టర్ తెలిపారు. తగ్గించిన విస్తీర్ణంలో మినుములు, పెసలు, వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో విస్తృతంగా సాగవుతున్న ఆయిల్ పామ్ పంటను ఇతర అనుకూల మండలాల్లోనూ ప్రోత్సహించాలని, ములకలపల్లి, చండ్రుగొండ తదితర మండలాల్లో నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్ పామ్ సాగు అవకాశాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఉపాధి హామీ పనులు, పశుసంరక్షణ అంశాల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ నీటి లభ్యత, సాగు వ్యయాలు, పంటల ద్వారా లభించే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన సాగు ప్రణాళిక రూపొందించుకునేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సునీత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మార్కెటింగ్ అధికారి అలీమ్ ఖాన్, భూగర్భ జలవనరుల శాఖ అధికారి రమేష్, తాసిల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, రైతులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.